**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మనవార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:188 | volume: 1, Issue:188 | గురువారం 05 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8 | వెల : 3.00


## భారత్ అమెరికా ట్రేడ్ డీల్‌తో కీలక రంగాలకు రక్షణ



**న్యూఢిల్లీ:** భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం వల్ల వ్యవసాయం, పాడి పరిశ్రమల వంటి కీలక రంగాలకు పూర్తి రక్షణ లభిస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయూశ్ గోయెల్ లోక్‌సభకు తెలిపారు. ఈ ట్రేడ్ డీల్ అమలుతో భారత వస్తువులపై అమెరికా విధిస్తున్న సుంకాలు గతంలో ఉన్న 50 శాతం నుంచి 18 శాతానికి తగ్గుతాయని స్పష్టం చేశారు. ఇతర పోటీ దేశాలతో పోలిస్తే భారత్‌పై యూఎస్ విధించిన సుంకాలు తక్కువగానే ఉన్నాయని పేర్కొన్నారు. భారత్, అమెరికా ఆర్థిక వ్యవస్థలు ఒకదానికొకటి పూరకంగా ఉన్నాయని పీయూశ్ గోయెల్ తెలిపారు. వికసిత్ భారత్ దిశగా దేశం ముందుకు సాగుతున్న తరుణంలో ఇంధనం, విమానయానం, డేటా సెంటర్లు, అణు ఇంధనం వంటి రంగాల్లో సామర్థ్యాన్ని పెంచుకోవడం అత్యంత అవసరమని చెప్పారు. ఈ రంగాల్లో అమెరికా అగ్రగామిగా ఉండటంతో, వాణిజ్య అవకాశాలపై భారత్ దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. దీని వల్ల భారత దిగుమతులు పెరుగుతూనే, ఎగుమతులు కూడా విస్తరిస్తాయని వివరించారు. భారతీయులకు ఇంధన భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని పీయూశ్ గోయెల్ స్పష్టం చేశారు. మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఇంధన వనరులను వైవిధ్యపరచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. విమానయాన, అణు రంగాలకు అవసరమైన గూడ్స్ విషయంలో అమెరికా భారత్‌కు కీలక భాగస్వామి అని పేర్కొన్నారు. ఈ చారిత్రక, నిర్మాణాత్మక ఒప్పందం భారత్–అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేస్తూ, వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి దేశ ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## రాయిరంగ్‌పూర్‌లో నూతన హాలిడే హోమ్ ప్రారంభం



**మయూర్భంజ్:** ఒడిశా రాష్ట్రం మయూర్భంజ్ జిల్లా రాయిరంగ్‌పూర్‌లో నిర్మించిన నూతన హాలిడే హోమ్‌ను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ హాలిడే హోమ్ ప్రారంభంతో మయూర్భంజ్ జిల్లాలో పర్యాటక, అతిథి సేవా రంగాలు మరింత బలోపేతం అవుతాయని అధికారులు తెలిపారు. ప్రకృతి సౌందర్యంతో కూడిన ఈ ప్రాంతానికి వచ్చే పర్యాటకులకు మెరుగైన వసతి సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి పర్యాటకం కీలక పాత్ర పోషిస్తుందని, ఈ హాలిడే హోమ్ ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అధికారులు అభిప్రాయపడ్డారు. పర్యాటక రంగం అభివృద్ధితో పాటు మౌలిక వసతులు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం ఒడిశా రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించే దిశగా కీలక అడుగుగా నిలుస్తుందని, రాష్ట్రానికి దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చే అవకాశముందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

## సామాను భద్రతలో వైఫల్యం




**హైదరాబాద్:** ప్రయాణికుడి సామానును భద్రంగా కాపాడడంలో విఫలమైనందుకు ఇండిగో ఎయిర్‌లైన్స్‌పై హైదరాబాద్ జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్I తీవ్రంగా స్పందించింది. ఇది సేవలో లోపమేనని తేల్చిన కమిషన్, బాధితుడికి రూ.60 వేల పరిహారం చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. ఫిర్యాదుపై ఆలస్యంగా స్పందించిన తీరు కూడా తప్పేనని స్పష్టం చేసింది. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం గంగన్నపేట గ్రామానికి చెందిన మహ్మద్ రైస్ ఖాన్ 2023 డిసెంబర్ 6న అబుదాబి నుంచి హైదరాబాద్‌కు ఇండిగో విమానంలో ప్రయాణించాడు. తన క్యాబిన్ బ్యాగ్‌లో 35.47 గ్రాముల బరువున్న 24 క్యారెట్ల బంగారు బ్రేస్‌లెట్‌ను తీసుకొచ్చాడు. దుబాయ్‌లో కొనుగోలు చేసిన ఆ ఆభరణానికి సంబంధించిన చెల్లుబాటు అయ్యే పన్ను బిల్లు కూడా అతని వద్ద ఉంది. అనంతరం శంషాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు, వినియోగదారుల కమిషన్‌ను కూడా ఆశ్రయించాడు. ఈ వ్యవహారాన్ని పరిశీలించిన కమిషన్, ప్రయాణికుడి సామానుపై ఎయిర్‌లైన్‌కు పూర్తి బాధ్యత ఉంటుందని స్పష్టం చేస్తూ, ఇండిగో నిర్లక్ష్యం వల్లే నష్టం జరిగిందని తేల్చింది. బాధితుడికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో రూ.60 వేల పరిహారం చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది.

## కుటుంబ కలహం ప్రాణం తీసింది




**రంగారెడ్డి:** రంగారెడ్డి జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. మొయినాబాద్ మండలంలోని కేతిరెడ్డిపల్లిలో పొలం వద్ద మహిళా న్యాయవాది స్వప్న హత్యకు గురయ్యారు. కుటుంబ కలహాల నేపథ్యంలో స్వంత సోదరుడే ఆమెను కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. చేవెళ్ల కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న స్వప్నకు కుటుంబంలో ఆస్తి సంబంధిత వివాదాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం పొలం వద్ద కుటుంబ సభ్యుల మధ్య పంచాయితీ జరుగుతుండగా, మాటా మాటా పెరిగి వాగ్వాదంగా మారింది. ఆ క్రమంలో సోదరుడు కత్తితో ఆమె మెడపై దాడి చేయడంతో స్వప్న అక్కడికక్కడే తీవ్రంగా గాయపడి మృతి చెందారు. స్థానికులు ఘటనను గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న మొయినాబాద్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ హత్య ఘటనపై న్యాయవాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లాయర్ స్వప్న హత్యను నిరసిస్తూ మొయినాబాద్ పోలీస్ స్టేషన్ ఎదుట న్యాయవాదులు ధర్నాకు దిగారు. హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలుపుతూ, నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఘటనతో ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

## మాదారం గ్రామంలో బీఆర్ఎస్ ప్రచారం



**పటాన్‌చెరువు:** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పటాన్‌చెరువు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత టి. హరీశ్ రావు పర్యటించారు. గ్రామ వీధుల్లో ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను పలకరించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలతో హరీశ్ రావు ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని, స్థానిక ఇబ్బందులపై వివరాలు సేకరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేశారు. మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు భవిష్యత్తు దిశను నిర్ణయిస్తాయని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థుల విజయంతోనే మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని హరీశ్ రావు స్పష్టం చేశారు. గ్రామస్తులు, మహిళలు ప్రచారానికి మద్దతు తెలిపారు.

## ఆన్‌లైన్ గేమ్ బానిసత్వం ప్రాణాలు తీసింది



**లక్నో:** ఉత్తర ప్రదేశ్లో దారుణ సంఘటన చోటుచేసుకుంది. ఆన్‌లైన్ కొరియన్ గేమ్‌కు బానిసలైన ముగ్గురు అక్కాచెల్లెళ్లు 9వ అంతస్తు నుంచి దూకి ప్రాణాలు తీసుకున్నారు. తల్లిదండ్రులు గేమ్ ఆడవద్దని మందలించడంతో మనస్తాపానికి గురై ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘటన మంగళవారం రాత్రి సుమారు 2.30 గంటల సమయంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఘజియాబాద్కు చెందిన 16 ఏళ్ల నిషిక, 14 ఏళ్ల ప్రాచి, 12 ఏళ్ల పఖి ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. చిన్ననాటి నుంచి అన్ని పనులు కలిసి చేసుకునే ఈ అక్కాచెల్లెళ్లు, కోవిడ్ కాలంలో టాస్క్ బేస్డ్ కొరియన్ ఆన్‌లైన్ గేమ్ 'కొరియన్ లవర్'కు బానిసలయ్యారు. గంటల తరబడి గేమ్ ఆడుతూ గడిపేవారని, స్కూల్‌కు కూడా సరిగా వెళ్లేవారు కాదని పోలీసులు తెలిపారు. అయితే అప్పటికే ముగ్గురూ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# విద్యార్థుల సంకల్పమే సకల విజయాలకు మూలం



**–శ్రీ కావ్య సమాఖ్య వ్యవస్థాపకులు బి. మధుసూదనరావు...**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త) ఫిబ్రవరి 4** విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు అంటే భయం వీడి ఆత్మవిశ్వాసంతో బాగా చదవాలని,సంకల్పమే సకల విజయాలకు మూలమని శ్రీ కావ్య సమాఖ్య వ్యవస్థాపకులు బి. మధుసూదనరావు అన్నారు.బుధవారం సత్యశోధక్ పాఠశాలలో శ్రీ కావ్య విద్యా విషయక సమాఖ్య, నిజామాబాద్ వారు పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించి ఉచితంగా స్టడీ మెటీరియల్స్ ను (ముఖ్యమైన ప్రశ్నలతో కూడిన ) అందించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో కావ్య సమాఖ్య వ్యవస్థాపకులు బి. మధుసూదనరావు ప్రసంగిస్తూ విద్యార్థులు పరీక్షల పట్ల ఉన్న భయాన్ని వీడి, మిగిలిన ఈ నెల రోజుల కాలాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి సబ్జెక్టును క్షుణ్ణంగా చదువుతూ పునశ్చరణ చేసుకుంటే మంచి మార్కులను సులభంగా సాధించవచ్చని తెలిపారు. ప్రతి సబ్జెక్టులోని ముఖ్యమైన అంశాలని, ప్రశ్నలను ఎలా అవగాహన చేసుకొని చదవాలనే మెలకువలను మధుసూదనరావు తెలిపారు. విద్యార్థులు సానుకూల దృక్పథంతో ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని క్రమశిక్షణ, పట్టుదలతో ప్రయత్నించాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య 10వ తరగతి విద్యార్థులకు ఇంత చక్కని ప్రేరణ కల్పించినందుకు కావ్య సమాఖ్య సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య సభ్యులు యన్. లింగం, జి. భూపతి రెడ్డి, శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పరీక్షల వేళ ఒత్తిళ్లకు లోనుకావొద్దు



**– టెన్త్ విద్యార్థినులతో ఎమ్మెల్యే: కవ్వంపల్లి...**

**శంకరపట్నం/మానకొండూర్ (మనవార్త ప్రతినిధి)ఫిబ్రవరి04** పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా పదో తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు.బుధవారం మార్నింగ్ వాక్ కు వెళ్లి తిరిగి వస్తున్నప్పుడు ఎల్ఎండీ కాలనీలో జడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో విద్యార్థినులతో ముచ్చటించారు.పరీక్ష రాసేందుకు ప్రశాంతంగా వెళ్లాలని,ఆందోళన,ఒత్తిడులకు గురికావద్దన్నారు.కష్టపడి చదివే విద్యార్థులు పరీక్షలను ఇష్టంగా రాస్తారన్నారు. ఇప్పటికైనా పరీక్షలకు సిద్ధమయ్యేందుకు పట్టుదలతో చదవాలని ఆయన సూచించారు.పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.చదువుల్లో రాణిస్తూ భవిష్యత్తుల్లో మంచి ఉద్యోగాలు సాధించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు.

## దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలోని చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనికి..



**–జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి...**

**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 4, మన వార్త ప్రతినిధి** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు – 2026 ప్రక్రియలో భాగంగా బుదవారం దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలోని చెక్ పోస్ట్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హైమావతి ఆకస్మికంగా తనికి చేశారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనికి చెయ్యాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి వాహన తనికి ప్రక్రియను వీడియో తియ్యాలని తెలిపారు. రిజిస్టర్ చెక్ చేశారు.విధులు పారదర్శకంగానిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోను ను వెతికి బాధితుని కి అప్పగించిన బ్లూ కోట్ పోలీసులు




**ఎల్లారెడ్డిపేట మండలం మన వార్తా ప్రతినిధి ఫిబ్రవరి:04** ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన దీటి నరసయ్య అనునతుడు తన మొబైల్ ఫోన్ పోగా, ఇట్టి ఫోన్ గురించి పోలీస్ స్టేషన్కు రాగా అట్టి మొబైల్ ఫోను ను టెక్నికల్ సహాయంతో సెల్ఫోన్ లొకేషన్ ట్రేస్ చేసి అక్కడికి వెళ్లి బ్లూ కోట్ కానిస్టేబుల్ సాయి, విహార్, హోంగార్డు శంకరులు,అక్క పెల్లి శివారులో గుర్తించి బాధితుడికి అప్పగించినారు. బాధితుడు వారికి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ సందర్భంగా ఎస్సై రాహుల్ రెడ్డి, మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్నట్లయితే నేరుగా పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని కోరారు.

## జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ గృహాలను నాణ్యతతో వేగంగా ఇళ్లు నిర్మించుకోవాలి...



**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 4, మన వార్త ప్రతినిధి** దుబ్బాక మండలం బల్వంతపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో 43 ఇండ్లు మంజూరు కాగా 15 మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని అసహనం వ్యక్తం చేశారు. మిగతా లబ్ధిదారులతో మాట్లాడి కట్టుకోడానికి సుముఖంగా లేని వాళ్ల నుండి లెటర్ తీసుకుని డిలీట్ చెయ్యాలనీ అధికారులను ఆదేశించారు. పోతుగంటి కనకాలక్ష్మి, కకిపడిగే నాగలక్ష్మి, కొంగరీ ప్రియాంక, గుండెల్లి లావణ్య గృహాలను పరిశీలించారు. త్వరగా నిర్మాణం పూర్తి చేసుకుని గృహ ప్రవేశాలు చెయ్యాలని లబ్ధిదారులకు తెలిపారు. ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టుకోవడం అనేది ఒక కళ లాంటిదని ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని మీ మీ యొక్క ఇంటికళనునెరవేర్చుకోవాలని తెలిపారు.

## 6 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కేతోజి కరుణ



**గజ్వేల్ ఫిబ్రవరి 4 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 6 వ వార్డులో ఇంటింటి ప్రచారంలో భాగంగా లక్ష్మి ప్రసన్న కాలనీలో నిర్వహించిన కేతోజి కరుణ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా కేతోజి వినోద్ కుమార్ మాట్లాడుతూ మీకు నిరంతరం అందుబాటులో ఉంటూ మీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారని నన్ను ఆశీర్వదించి నాకు ఒక్క అవకాశం ఇవ్వండి ఓటు వేయడం మీ వంతు అభివృద్ధి చేయడం నా వంతు మీరూ అందరూ నన్ను ఆశీర్వదిస్తారని ఆశా భావంతో ఎదురుచూస్తున్నాను ఈ సందర్భంగా అన్నారు. కౌన్సిలర్ అభ్యర్థి గా మ అమ్మ కేతోజి కరుణ మీ ముందుకు వస్తున్నారని వార్డ్ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని చెప్పారు అలాగే లక్ష్మి ప్రసన్న కాలనీలో వీధిలో రోడ్డు సరిగ్గా లేకపోవడం గత 10 సంవత్సరాల నుండి ఎ ప్రభుత్వం పట్టించుకునే నాథుడే లేడు కాబట్టి నేను ఇవి చేయడానికి ముందుకు వస్తున్ననీ మీరు ఆదరించి నన్ను 6,వ వార్డు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు, మీ అమూల్యమైన ఓటు బ్యాటు గుర్తు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు

## ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా బ్యాంక్ ఆఫ్ బరోడా సందర్శించిన విద్యార్థులు



**నిజామాబాద్ జిల్లా సిరికొండ ( మన వార్త ) జనవరి 4**సిరికొండ మండల కేంద్రంలో గల పీ యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల & కళాశాలలో జజుజ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల్లో ఆర్థిక అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి గారి ఆదేశాల మేరకు విద్యార్థులు సిరికొండ మండల కేంద్రంలో ఉన్న బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖను సందర్శించారు.ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులు విద్యార్థులకు బ్యాంకింగ్ వ్యవస్థ,పొదుపు ఖాతాలు,కరెంట్ అకౌంట్లు,ఫిక్స్డ్ డిపాజిట్లు,లోన్లు,ఏటీఎం వినియోగం, డిజిటల్ లావాదేవీలు,యుపిఐ,ఆన్లైన్ బ్యాంకింగ్ వంటి అంశాలపై విపులంగా వివరించారు.అదేవిధంగా డబ్బును ఎలా ఆదా చేయాలి,ఆర్థిక క్రమశిక్షణ ఎంత ముఖ్యమో,భవిష్యత్తులో ఆర్థికంగా స్వావలంబన సాధించడానికి అవసరమైన చర్యలపై విలువైన సూచనలు అందించారు.విద్యార్థులు బ్యాంకింగ్కు సంబంధించిన తమ సందేహాలను బ్యాంక్ సిబ్బందిని అడిగి తెలుసుకోవడం విశేషం. బ్యాంక్ అధికారులు విద్యార్థుల ప్రశ్నలకు ఓర్పుతో సమాధానాలు ఇచ్చి, ప్రాయోగికంగా బ్యాంక్ కార్యకలాపాలను చూపించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆర్థిక పరిజ్ఞానం పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు, బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది సహకారం అందించారు. విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడతాయని, ఆర్థిక అక్షరాస్యత ప్రతి విద్యార్థికి తప్పనిసరి అని వాణిజ్యశాస్త్ర ఉపాధ్యాయుడు రమేష్ గారు పేర్కొన్నారు ఆర్థిక అవగాహన కలిగిన విద్యార్థులే సమాజాన్ని ముందుకు నడిపిస్తారని, ఇటువంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి తెలిపారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు..



**–జిల్లా కలెక్టర్ కె హైమావతి...**

**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 4, మన వార్త ప్రతినిధి** దుబ్బాక మండలం హబ్సీపూర్ గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్న బోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా తనికి చేశారు.అన్నం, గుడ్డు, పాలకూర పప్పు, ఆలుగడ్డ టమాటాలనుపరిశీలించారు. మెను పాటిస్తున్నారు కానీ కూరలు ఏ పాఠశాల చూసినా సాంబారు మాదిరిగా పలచగా ఉన్నందున అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు ప్రకారం సరిపడినంత ఆహార పదార్థాలు వండేలా చర్యలు తీసుకోవాలని, చేసిన వంటలు నాణ్యతగా రుచికరంగా లేకపోతే ఉపేక్షించేది లేదని ప్రిన్సిపల్ లనుఆదేశించారు.విద్యార్థులకు పౌష్టికాహారంఅందించడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని విధులు సక్రమంగా నిర్వహించాలని లేకపోతేకఠినచర్యలుతప్పవని ఆదేశించారు.అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని తనికి చేశారు. పిల్లలకు ఆహారాన్ని తినేలాగా చూడాలని తిన్న తరవాత ఆడుకోడానికి ఆట వస్తువులు లేకపోతే పడుకోబెట్టాలని సిబ్బందిని ఆదేశించారు.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేర బేగం గౌస్

**మన వార్తా ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మండలం ఫిబ్రవరి:04** కేంద్రంలోని సాదు వెంకట్ రెడ్డి, ఫంక్షన్ హాల్ లో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 135, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ ఎల్లారెడ్డిపేట తహసిల్దార్ సుజాత , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు లబ్ధి పొందిన లబ్ధిదారులు కేకే మహేందర్ రెడ్డి,కి మరియు సీఎం రేవంత్ రెడ్డి,కి ప్రత్యేక ధన్యవాదాలు



తెలిపారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మడి నరసయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బండారి బాల్రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండా ర్రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నందకిషన్, అంద బాబయ్య, గుర్రాల రాజిరెడ్డి, ముద్ర కోలా సాయి ప్రేమ్, ఆర్, ఐ,శ్రావణ్ కుమార్, మండే శ్రీనివాస్ యాదవ్, దండు శ్రీనివాస్, జజ్జరి దేవరాజ్, మరియు ఇటి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు మండల వ్యాప్తంగా పలు గ్రామాలనుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు,ఎల్లారెడ్డిపేట మండల తహసీల్దార్ సుజాత, మండల ఫోరం అధ్యక్షులు నారాయణపురం సర్పంచ్ దోమ్మటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న బాబు, పాల్గొన్నారు.

# కన్నుల పండుగ గా శ్రీ మడేలేశ్వర స్వామి కళ్యాణం



**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 04 :**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ మడేలేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం కన్నుల పండుగ గా జరిగింది,గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ రాచర్ల హనుమాన్ల శర్మ, సురేష్ శర్మ ల ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం హోమం శ్రీ మడేలేశ్వర స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా రజక సంఘం మహిళలు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు, కళ్యాణ మహోత్సవంలో సర్పంచ్ ల పోరం మండల అధ్యక్షులు దోమ్మాటీ నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి , శ్రీ లక్ష్మీ కేశవ పెరుమల్ల స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు పారిపెల్లి రామిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రామిరెడ్డి, సర్పంచ్ సిర్రం నాగరాజు యాదవ్, కాంగ్రేస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి, నంది కిషన్, కదిరే శ్రీనివాస్ గౌడ్ , శ్రీనివాస్ యాదవ్, అన్నవేని రవి యాదవ్, ముత్యం శ్రీనివాస్ రెడ్డి, రవి, తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుచున్నారు, ఈ సందర్భంగా అన్నప్రసాదం కార్యక్రమం జరిగింది

# గ్రామాల్లో అక్రమ మద్యం తయారీ విక్రయాలపై కఠిన చర్యలు

**–హుస్నాబాద్ ఎక్సైజ్ పవన్...**

**–ఇద్దరు నాటు సారా తయారుదారుల బైండ్ ఓవర్...**

**బెజ్జంకి, ఫిబ్రవరి 4(మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని చీలాపూర్ పల్లి వడ్డెర కాలనీ కి చెందిన నాటు సారా తయారీదారులు దండ్ల గౌరవ్వ, సంపంగి మల్లీశ్వరి పై ప్రోహిబిషన్ అండ్ ఎక్సయిజ్ హుస్నాబాద్, సిద్దిపేట పోలీసులు సంయుక్తంగా చర్యలు చేపట్టారు. గ్రామంలో నటుసారా తయారు చేస్తున్నారని సమాచారంతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ హుస్నాబాద్



సిద్దిపేట పోలీసులు సంయుక్తంగా చర్యలు చేపట్టారు.నాటు సారా తయారు చేస్తున్న వ్యక్తులను పట్టుకుని కేసు నమోదు చేసి బెజ్జంకి తహసీల్దార్ శ్రీకాంత్ ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగింది.తిరిగి వీరు మళ్ళీ నాటు సారా తయారుచేస్తే లక్ష రూపాయల జరిమానా గాని ఒక సంవత్సరం జైలు శిక్ష గాని ఉంటుందని హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐ పవన్ తెలిపారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో అక్రమ మద్యం తయారీ, విక్రియాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని,అక్రమ మద్యం నిర్మూలనకు ప్రజలు సహకరించాలని పోలీసులు, అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎస్సై దామోదర్, ట్రైనీ ఎస్సై మధుసూదన్,తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలకు కొండాపూర్ విద్యార్థి ఎం. శ్రీశాంత్ రాష్ట్రస్థాయికి ఎంపిక



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 4** సిరికొండ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఎం. శ్రీశాంత్ ఉమ్మడి నిజమాబాద్ అండర్ 16 సెలక్షన్లో వాలీబాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఫిబ్రవరి తేదీ 5 నుండి 8 వరకు నిజామాబాద్ జిల్లా తమ్మరపల్లిలో జరిగే రాష్ట్రస్థాయిలో పాల్గొంటారు. ఇట్టి సందర్భంగా శ్రీశాంత్ ని ప్రధానోపాధ్యాయులు లాల్ సింగ్ మరియు పిఆర్టియు మండల అధ్యక్షులు మోజి రామ్, పిడి శ్రీనివాస్, ఉపాధ్యాయుల బృందం, కొండాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీమతి మానస శ్రీధర్ వి డి సి సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీ విద్యార్థులకు అరటిపండ్ల పంపిణీ




ప్రథమ పుత్రుడు అయిన కొండ అనిల్ కుమార్ గౌడ్, (USA) జన్మదిన సందర్భంగా ఎంపీపీ ఎస్ అంబేద్కర్ నగర్ స్కూల్ లోని విద్యార్థినీ విద్యార్థులకు అరటిపండ్ల పంపిణీ కార్యక్రమం సర్పంచ్ కుండా రమేష్ గౌడ్ చేతుల మీదుగా చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినే విద్యార్థులందరూ అనిల్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో కొండ ఆంజనేయులు గౌడ్, అందే దేవరాజు, దొంత మనోహర్ అందె సురేష్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొనడం జరిగింది.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరడం ఖాయం

**– 4వ వార్డులో జోరుగా సాగుతున్న బిజెపి ఇంటింటి ప్రచారం...**
**– ప్రజా సేవకే తన జీవితం అంకితం: అభ్యర్థి రొట్టెల శ్రీనివాస్...**

**గజ్వేల్, ఫిబ్రవరి 4 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 4వ వార్డులో బుధవారం నాడు భారతీయ జనతా పార్టీ ప్రచారం జోరుగా సాగింది. వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రొట్టెల శ్రీనివాస్ మరియు బిజెపి సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీపై ఈసారి బిజెపి జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



4వ వార్డు అభ్యర్థి రొట్టెల శ్రీనివాస్ మంచి మనసున్న వ్యక్తి అని, నిత్యం ప్రజలకు సహాయం చేసే గుణం ఉన్నందునే ఆయనను అభ్యర్థిగా ఎంపిక చేశామన్నారు. తాను చైర్మన్ గా ఉన్న సమయంలో కేంద్ర నిధులతో మున్సిపాలిటీని ఎంతగానో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని విమర్శించారు. వార్డు ప్రజలు ఈ విషయాలను గమనించి, మున్సిపాలిటీలోని 20 వార్డులలో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం 4వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి రొట్టెల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే, 4వ వార్డులో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేసి ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. వార్డులో గ్రంథాలయాన్ని పునరుద్ధరిస్తామని, సిసి రోడ్లను మెరుగుపరుస్తామని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే ప్రతి పథకాన్ని అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తానన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో కేంద్ర, రాష్ట్ర నిధులు తీసుకొచ్చి వార్డు సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. కావున ప్రజలందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దు



**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 4, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం పట్టణంలో పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా ఆరుగురు వ్యక్తులను మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి, ముందు హాజరుపరచగా విచారణచేసిఆరుగురువ్యక్తులకు 62,000- జరిమానా విధించారు, డ్రైవింగ్ లైసెన్స్ లేని ఇద్దరికి ఒక్కొక్కరికి 5,000 చొప్పున మొత్తం 10,000/- జరిమాన విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్, మాట్లాడుతూ. రోడ్డుప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వాళ్ల ని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాళ్ల కి ప్రమాదం రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమనిప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడంజరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వాళ్ల ని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేలరూపాయలజరిమానా విధించడం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ జరుగుతుందన్నారు.

## ప్రజ్ఞాపూర్ లో స్టార్ హెల్త్ ఆధ్వర్యంలో బస్టాండ్ పునర్నిర్మాణం




**గజ్వేల్ ఫిబ్రవరి 4 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో జగదేవపూర్ వెళ్ళే చౌరస్తా వద్ద స్టార్ హెల్త్ గుడాల రాధాకృష్ణ వారి మిత్రులు బావాస్ బ్యాచ్ సౌజన్యంతో ,మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ, లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి లయన్స్ క్లబ్ పర్యవేక్షణలో బస్టాండ్ పునర్నిర్మాణం చేసి బుధవారం స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ మూడు రాష్ట్రాల బిజినెస్ హెడ్ కె బాల బాలాజీ శ్రీనివాస్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ అమర్నాథ్ రావు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ పవన్ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా డిపో మేనేజర్ పవన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు సేవాగుణం కలిగి ఉండాలని స్టార్ హెల్త్ రాధాకృష్ణ వారి మిత్రుల సౌజన్యంతో ఇక్కడ బస్టాండ్ పునర్నిర్మానం చేయడం అభినందనీయమని అన్నారు, అనంతరం లయన్ అమర్నాథ్ రావు మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా లయన్స్ క్లబ్ సభ్యులు రాధాకృష్ణ వారి మిత్రులు స్టార్ హెల్త్ వారి సౌజన్యంతో ప్రయాణికులకు సౌకర్యవంతంగా బస్టాండ్ ఏర్పాటు చేయడం శుభసూచికమని అన్నారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తా, ఉప్పల మెట్టయ్య లయన్ సంగునూరి సత్యనారాయణ, డాక్టర్ కుమార స్వామి, రాం పనిదర్ రావు, నేతి శ్రీనివాస్, మల్లేశం గౌడ్,సంతోష్,నాగేందర్, లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి డాక్టర్ శైలజ,సుజాత,స్రవంతి, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి 11,500 ఆర్థిక సహాయం అందజేసిన లైన్స్ క్లబ్ సభ్యులు



**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 04 :**ఎల్లారెడ్డిపేట మండలం హరిజాన్ నగర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి ఎల్లారెడ్డిపేట లైన్స్ క్లబ్ సభ్యులు 11,500 రూపాయలు ఇండియన్ ఓవర్సీస్ ఎల్లారెడ్డిపేట బ్యాంకు లో బుధవారం ఫిక్స్ డిపాజిట్ చేసి అట్టి పత్రాన్ని అందజేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు, హరిదాస్ నగర్ గ్రామానికి చెందిన తౌటి మల్లేశం, అనారోగ్యంతో ఇటీవల మరణించారు దీంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది, ఆ నిరుపేద కుటుంబానికి ఉండనికి ఇల్లు లేదు గుంటెడు జాగలేదు ఆ నిరుపేద కుటుంబాన్ని అతని భార్య దేవలక్ష్మి,కూలి పని చేసి కుటుంబాన్ని పోషిస్తుంది, దేవలక్ష్మి, కి ఇద్దరు ఆడపిల్లలు పెద్దమ్మాయి దివ్య,కు అప్పుచేసి పెళ్లి చేసింది, చిన్న కూతురు కీర్తన, ను సిద్దిపేటలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 9, వ తరగతి చదివిస్తుంది, ఆ కుటుంబ దీన పరిస్థితిని సర్పంచ్ సిద్రం నాగరాజు యాదవ్, లైన్స్ ఎల్లారెడ్డిపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులు కొలనూరి శంకర్ కు, తెలుపగా శంకర్, తో పాటు లైన్స్ క్లబ్బు సభ్యులు నంది కిషన్, రావుల లింగారెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి, ముత్యంరెడ్డి, మెండే శ్రీనివాస్ యాదవ్,గుర్రల రాజిరెడ్డి ,వంగ శ్రీకాంత్ రెడ్డి, బందారపు లక్ష్మారెడ్డి , సిద్రం నాగరాజు యాదవ్, మెకానిక్ సాంబయ్య , రావుల మల్లారెడ్డి, లు 11,500 నగదును ఐఓబి బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసి అట్టిపత్రాన్ని కీర్తనకు అందజేశారు, ఈ కార్యక్రమంలో వంగ మల్లారెడ్డి, బండారి బాల్ రెడ్డి, కస్తూరి ప్రవీణ్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కౌంటింగ్ సిబ్బంది




**–ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించిన జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ కే. హైమవతి..**

**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 4, మన వార్త ప్రతినిధి**

సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 నిర్వహణలో భాగంగా బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోజిల్లాలోఎన్నికలు జరగనున్నచేర్యాల,హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల ఎన్నికల పోలింగ్ ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అదర్ పోలింగ్ సిబ్బందిని రెండవ విడత ర్యాండమైజేషన్ పద్ధతిలోఆన్లైన్లోకేటాయించారు. చేర్యాల మున్సిపాలిటీకి 122 మంది సిబ్బందిని, హుస్నాబాద్ మున్సిపాలిటీకి 200 మంది సిబ్బందిని, దుబ్బాక మున్సిపాలిటీకి 205 మంది సిబ్బందిని,గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి 364 మంది సిబ్బందిని కేటాయించారు. వీరితోపాటుగా ప్రతి మున్సిపాలిటీకి 20 శాతం అదనపు (రిజర్వ్) ఎన్నికలపోలింగ్అధికారులను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. వీళ్ళ కి ఈనెల 7వ తేదీన ఐడీఓసి సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ విధానంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అలాగే ఈనెల 13వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సిబ్బందిని కూడా రాండమైజేషన్ ద్వారా కేటాయించారు. చేర్యాల మున్సిపాలిటీకి 26 మంది సిబ్బందిని, హుస్నాబాద్ మున్సిపాలిటీకి 26 మంది సిబ్బందిని, దుబ్బాక మున్సిపాలిటీ 26 మంది సిబ్బందిని మరియు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి 40 మంది సిబ్బందిని వీరితోపాటు 20% అదనపు (రిజర్వ్) సిబ్బందిని ర్యాండమైజేషన్ పద్ధతిలో నియమించారు. ఈ కౌంటింగ్ సిబ్బందికి ఈనెల 9 వ తేదీన ఐడీఓసి సమావేశ మందిరంలో ఓట్ల లెక్కింపు పై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ ప్రక్రియను మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం ఆన్లైన్ ద్వారా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, డిఆర్డీఓ జయదేవ్ ఆర్యా, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల సిబ్బంది మాస్టర్ ట్రైని రామస్వామి, ఎలక్షన్ విభాగం అధికారులు, ఈడియం ఆనంద్ టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి, ఇంటర్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి...



**–జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి...**

**మధిర,ఫిబ్రవరి 04( మన వార్త )**పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతిపెద్ద బహుమతి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. బుధవారం మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఎర్రుపాలెం మండల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో నిర్వహించిన తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, విద్యార్థినిలతో కలిసి కలెక్టర్ సామాజిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కుల వివక్ష లేని సమాజంగా తెలంగాణలో నిర్మించే దిశగా ప్రభుత్వం సామాజిక ఆర్థిక సర్వేను విజయవంతంగా నిర్వహించి, రిపోర్టును ఫిబ్రవరి 4, 2025న అసెంబ్లీలో ప్రవేశ పెట్టిందని అన్నారు. కుల, మత విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలను 40 శాతం పెంచడం జరిగిందని, పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించడం కోసం సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వం కల్పించే సదుపాయాలను వినియోగించుకుంటూ పిల్లలు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకుంటే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం లక్షలు, కోట్ల రూపాయలు ఖర్చు చేసి మంచి విద్యాసంస్థలు ఏర్పాటు చేయడమే కాకుండా విద్యార్థులకు అవసరమైన డైట్, కాస్మొటిక్ ఛార్జీలు, ఇతర మౌళిక వసతులు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టిందని అన్నారు. ప్రభుత్వ గురుకులాలకు ప్రజల నుంచి మంచి డిమాండ్ ఉందని అన్నారు. మంచి విద్యాసంస్థల్లో నేడు పిల్లలు చదువుతున్నా రని, అనేక ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన ల్యాబ్, క్రీడలు ఆడేందుకు వసతులు మన గురుకులాల వద్ద ఉన్నాయని తెలిపారు. పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు మనం ఇచ్చే అతి పెద్ద బహుమతి అవుతుందని, భవిష్యత్తులో ఎట్టి పరిస్థితుల్లో రిగ్రెట్ ఫీల్ కాకుండా ఉండాలని అన్నారు. చదువు, క్రీడలు, మనం చేసే పనిలో పిల్లలు తమ ఎనర్జీని 100 శాతం అందించాలని అన్నారు. విజయం వెంటనే రాదని, అనేక ఓటములు, అడ్డంకులను అధిగమిస్తేనే మంచి విజయం సాధ్యం అవుతుందని అన్నారు. రాబోయే 10, ఇంటర్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటి చైర్మన్ బండారు నరసింహారావు, ఎర్రుపాలెం మండల తహసీల్దారు ఉషా శారద , ఎంపిడివో బి. సురేందర్, అధికారులు, తదితరులు జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.

## ధాన్యాన్ని దోచేసిన దళారి...?



**కల్వకుర్తి. ఫిబ్రవరి 4 మన వార్తా ప్రతినిధి**నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణానికి చేరువలో ఉన్న ఓ రైస్ మిల్లు కస్టమ్ మిల్లింగ్ రైస్ కొరకు ప్రభుత్వం నుండి ధాన్యాన్ని తీసుకున్నారు. ఒక సీజన్ కు సంబంధించిన బాకీ తీరకముందే తర్వాతి సీజన్లోనూ వారికున్న పలుకుబడితో అధికారులకు ఎరవేసి పట్టణంలో అన్ని రైస్ మిల్లుల కంటే అధిక కోట ధాన్యాన్ని అప్పుగా తీసుకొని ప్రభుత్వానికి పంగనామం దాదాపు 7 కోట్లు పెట్టారు. పట్టణంలో ఎన్నో సంవత్సరాల నుండి నమ్మకంగా సివిల్ సప్లై కి ఎలాంటి బాకీ పడకుండా ఉన్న మిల్లర్లను కాదని అధికారుల చేతులు తడిపే వారికి పెద్ద పీట వేస్తున్నారని, ప్రభుత్వం సొమ్మును కాజేయడానికి ప్రైవేటు భూమిని లీజుకు తీసుకొని, ఓ షెడ్డును, తక్కువ ధరలో మిషనరీ తెచ్చి రైస్ మిల్లు కొరకు అనుమతులు తీసుకొని కస్టమ్ మిల్లింగ్ రైస్ ధాన్యాన్ని కోట్లలో కొల్లగొడుతున్నారని పట్టణంలో చర్చనీయాంశమైంది. కస్టమ్ మిల్లింగ్ ధాన్యాన్ని అందరూ మిల్లర్లు మాయం చేశారనేది జగమెరిగిన సత్యం. కాగా అందులో కొందరి పై మాత్రమే క్రిమినల్ కేసులు నమోదు చేశారని, దాదాపు 7 కోట్ల విలువగల ధాన్యాన్ని మాయం చేసిన ఈ మిల్లు యజమాని పై ఎలాంటి క్రిమినల్ కేసు నమోదు కాలేదని, రెండు , మూడు కోట్లు బకాయి ఉన్న మాపై కేసులు నమోదు చేశారని వారి ఆవేశం ఆ నోట ఈ నోట ధాన్యం దళారుల దందా బయటకుపొక్కింది. అంతేగాక ఈయన సొంత ఊరిలో ఉన్న పొలంలో పారాబైయిల్డ్ మిల్లు నిర్మాణం చేపడుతున్నట్లు, ప్రభుత్వ సొమ్మును మరోసారి దోచుకోవడానికి తెరతీస్తున్నట్లు కేసుల వలలో చిక్కిన తోటి మిల్లర్లే బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. కాగా మంత్రాలయం స్వాములవారి పేరు పెట్టుకున్న అధికారి జిల్లా పరిపాలన కార్యాలయం నుండి పట్టణం వరకు పావులు కలిపే ఆటలో ఆరితేరరని, ఈ స్వామివారి అనుగ్రహం ఉంటేనే వందల కోట్ల వడ్ల ట్రక్ షీట్లు వస్తాయని ధాన్యం రాని దళారులు అధికారిపై నిప్పులు చరుగుతున్నారు. ఈ అధికారి బాగోతంపై సివిల్ సప్లై కమిషనర్ , విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయాలకు కొందరు సామాజిక కార్యకర్తలు ఫిర్యాదులు చేస్తున్నట్లు సమాచారం.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక



**కొడిమ్యాల:ఫిబ్రవరి 4 మన వార్త ప్రతినిధి** కరీంనగర్ జిల్లా నగునూరు గ్రామంలో ఫిబ్రవరి 1 వ తేదీన జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలలో కొడిమ్యాల మండలం లోని మోడల్ స్కూల్ 9 వ తరగతి విద్యార్థి సీ హెచ్.శివ సాత్విక్ చక్కటి ప్రతిభ కనబర్చి ఈ నెల 6వ తేది నుండి 8వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లా కమ్మరిపల్లి గ్రామం లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఎంపికయిన విద్యార్థి శివ సాత్విక్ ను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బి.లావణ్య, ఫిజికల్ డైరెక్టర్ డి. అనూప్ రెడ్డి,మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం అభినందించారు

## స్కామ్లు చేసిన వారికే బీఆర్ఎస్ బీఫామ్ ఇస్తుంది...

**-కన్నీరు మున్నీరైన టిఆర్ఎస్ రెబల్ అభ్యర్థి చింతల బాలమణి....**

**రాములు రామయంపేట ఫిబ్రవరి 4 ( మన వార్త ప్రతినిధి)** స్కాములు చేసినవారికి టిఆర్ఎస్ టికెట్లు ఇవ్వడం జరుగుతుందని నమ్మించి మోసం చేసి బజారున పాడేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకి దక్కుతుందని టిఆర్ఎస్ అభ్యర్థి ఐదవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థి చింతల బాలమణి తెలిపారు, ప్రతిరోజు గృహిణిగా ఉండి ఇంట్లో పూజలు చేసుకునే మహిళనని తనను అనవసరంగా రోడ్డుపై వేసి ఇబ్బందుల గురి చేశారని బిఆర్ఎస్ బి ఫామ్ ఇస్తామని చెప్పి మోసం చేసింది మమ్మల్ని మనోవేదన గురిచేసిందని ఆమె కన్నీరు మున్నీరయ్యారు, రామాయంపేట




మున్సిపల్ లోని చింతల బాలమణి రాములు నివాస గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అంటేనే మోసపూరిత పార్టీ అని 24 సంవత్సరాలుగా పార్టీ జెండాలు మోసి పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని కృషిచేసిన గుర్తింపు ఇవ్వలేదని స్వాములు చేసిన వ్యక్తికే బీఫామ్ ఇచ్చి బరిలో ఉంచారని వారు ఆవేదన వ్యక్తం చేశారు రాబోయే రోజుల్లో మున్సిపల్ పట్టణంలో టిఆర్ఎస్ గల్లంత అవుతుందని రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన తనను రోటి మేకర్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆమె కోరారు బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం 24 సంవత్సరాలుగా జెండాలు మోసి పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన తన భర్త రాములు ముందుండి పని చేశారని అలాంటి వ్యక్తికే మోసం చేసిన ఘనత ఒక టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని స్కాములు చేసిన వ్యక్తికే బీఫామ్ ఇచ్చి బరిలో ఉంచడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు, ఈనెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గల్లంతవ్వడం ఖాయమని మోసపూరిత పార్టీ అంటే అది టిఆర్ఎస్ పార్టీ ఆమె అన్నారు, నామినేషన్ల సమయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంటుండి నామినేషన్ వేయించడం జరిగిందని నామినేషన్ లు పూర్తయ్యే వరకు కూడా బీఫాశీ మీకే రావడశీ జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మీరే అని నాయకులు చెప్పడం జరిగిందని, మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటా ప్రచారం చేస్తూ తమకు ఓటు వేయాలని ఓటర్లను ప్రాధేయ పడ్డామని వారన్నారు, చివరకు బీఫామ్ తమకు ఇవ్వకుండా రెండున్నర కోట్లు స్కామ్ చేసిన వ్యక్తి అంటూ టిఆర్ఎస్ నాయకులు వెల్లడించి చివరికి అతనికే బీఫామ్ ఇవ్వడం ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. అన్ని విషయాలను సైతం ప్రజలు గమనిస్తున్నారని స్కాములు చేసిన వ్యక్తి అభివృద్ధి పరిచిన వ్యక్తులను ప్రజలు గమనిస్తున్నారని, స్వతంత్ర అభ్యర్థి బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన తనను గెలిపించాలంటూ చింతల బాలమణి రాములు వేడుకున్నారు.

## కారు గుర్తుకు ఓటేద్దాం అభివృద్ధికి బాట వేద్దాం...

**-అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా...**

**-7వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి వేముల సంగీత క్రిష్ణా జోరుగా ప్రచారం...**

**యాదాద్రి భువనగిరి మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి



మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ఏడవ వార్డులో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వేముల సంగీత కృష్ణ బుధవారం రోజు ఉదయం సాయంత్రం జోరుగా ప్రచారం చేస్తూ ఈనెల 11న జరగబోయే ఎన్నికలలో బ్యాలెట్ నెంబర్ 2 పై ఉన్న కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాముడు ఏలిన రాజ్యంలో , గాంధీ పుట్టిన దేశంలో జీవనం గడుపుతున్న మన ఓటు విలువను తెలుసుకొని నిజాయితీగా పనిచేసే , ప్రజాసేవ చేసే నాయకులని ఎన్నుకోవాలని పేర్కొన్నారు. తనను గెలిపిస్తే అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని , నిరంతరం వార్డు సమస్యలు తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎల్లప్పుడూ వార్డులో అందుబాటులో ఉండి వార్డు అభివృద్ధికి సహకరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు , వార్డు సభ్యులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 17 వ వార్డులో జోరుగా సాగుతున్న కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం గాజుల భారతమ్మ చంద్రమౌళి



**– ప్రజా సేవకే తన జీవితం అంకితం....**

**గజ్వేల్ ఫిబ్రవరి 4 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 17 వ వార్డులో బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా సాగింది. వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గాజుల భారతమ్మ చంద్రమౌళి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈసారి కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 17 వ వార్డు అభ్యర్థి గాజుల భారతమ్మ చంద్రమౌళి మంచి మనసున్న వ్యక్తి అని, నిత్యం ప్రజలకు సహాయం చేసే గుణం ఉన్నందునే ఆయనను అభ్యర్థిగా ఎంపిక చేశామన్నారు ఎల్లవేళలో ప్రజల మధ్యలో ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న ప్రభుత్వానికి తెలూయదేశి పరిష్కరిస్తారని అన్నారు

## సతి గెలుపు కోసం పతి ప్రచారం– గెలుపు ఖాయమన్న ఎనిశెట్టి శ్రీవాణి



**రామాయంపేట ఫిబ్రవరి 4 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపల్ పరిధిలోని పదవ వార్డు ప్రచారంలో హస్తశీ హావ కొనసాగుతుంది, పదో వార్డు లో కాంగ్రెస్ అభ్యర్థి ఎనిశెట్టి శ్రీవాణి అశోక్ గుప్తా తనదైన శైలిలో ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకట్టుకుంటుంది, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు, ఎన్నికల ప్రచారంలో మున్సిపల్ ఇంచార్జ్ మహిపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి, గజవాడ నాగరాజు, కౌన్సిలర్ అభ్యర్థి శ్రీవాణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదలకు ఎన్నో సంక్షేమ పథకాల ప్రవేశపెట్టడం జరిగిందని మహిళలకు ఉచిత బస్సు సన్నబియ్యం పంపిణీ 200 యూనిట్ల ఉచిత ఉద్దీత్ తో పాటు అనేక అభివృద్ధి పనులు చేపడం జరిగిందని వారు తెలిపారు మున్సిపాలిటీ మరింత, అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్తోనే సాధ్యమని కాంగ్రెస్ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారితో గెలిపించాలని వారు కోరారు,

## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి ఏంటో చూపిస్తా 8వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి లలిత గణేష్ యాదవ్



**కల్వకుర్తి ఫిబ్రవరి 4 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ 8వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా లలిత గణేష్ యాదవ్ పోటీ చేయడం జరుగుతుందని తమ గుర్తు ఉంగరం గుర్తు అని సుభాష్ నగర్ కాలనీ ప్రజల కోరిక మేరకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడం జరుగుతుందని ఈరోజు ఉదయం కల్వకుర్తి పట్టణంలోని వెంకటేశ్వర గుడిలో పూజలు చేసి ప్రచారం చేపట్టారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 15 సంవత్సరాలు గా కాంగ్రెస్ పార్టీలో బీసీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ గా పదవి ఉందని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతో పని చేయడం జరిగిందని పార్టీ తనకు టికెట్ ఇవ్వలేదని స్వతంత్ర అభ్యర్థిగా ఉంగరం గుర్తు తో మీ ముందుకు వస్తున్నానని సుభాష్ నగర్ కాలనీలో ఏలాంటి పదవిలేకున్నా సుభాష్ నగర్ కాలనీ వాసుల కోసం కాలనీ అభివృద్ధి కోసం అధికారులతో నాయకులతో పోరాడి సిసి రోడ్లు మురికి కాలువలు చేపించడం జరిగిందని అభివృద్ధి పనులు చేయించడంలో అనుభవం ఉందని సుభాష్ నగర్ కాలనీ వాసులు ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే అన్నివేళలా సుభాష్ నగర్ కాలనీలో ఉంటూ ఎక్కడ సమస్య వచ్చినా అక్కడ స్వయంగా వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

## మరో అవకాశం ఇవ్వండి మరింత అభివృద్ధి చేసి చూపిస్తా



**-18వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి అందె శంకర్ విస్తృత ప్రచారం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పురపాలక సంఘం పరిధిలోని స్థానిక 18వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అందె శంకర్ తన అనుచరులతో కలిసి బుధవారం రోజు ఉదయం సాయంత్రం జోరుగా ప్రచారం చేస్తూ ఈనెల 11న జరగబోయే ఎన్నికలలో బ్యాలెట్ నెంబర్ 2 పై ఉన్న కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాముడు ఏలిన రాజ్యంలో , గాంధీ పుట్టిన దేశంలో జీవనం గడుపుతున్న మన ఓటు విలువను తెలుసుకొని నిజాయితీగా పనిచేసే , ప్రజాసేవ చేసే నాయకులని ఎన్నుకోవాలని పేర్కొన్నారు. తనను గెలిపిస్తే అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని , నిరంతరం వార్డు సమస్యలు తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎల్లప్పుడూ వార్డులో అందుబాటులో ఉండి వార్డు అభివృద్ధికి సహకరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు , వార్డు సభ్యులు , వార్డు ప్రజలు అభ్యర్థి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమే...



**-కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి...**

**రామాయంపేట ఫిబ్రవరి 4 ( మన వార్త ప్రతినిధి )** రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసింది కేసీఆర్ ప్రభుత్వంఅని రాష్ట్రంలో కేవలం 3 నియోజకవర్గాల ను మాత్రమే అభివృద్ధి చేశారని మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు,రామయంపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 5వ వార్డులో ప్రచారంలో మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థుల తో పాటు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మైనశీ పల్లి రోహిత్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు, లతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మంత్రి వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సర్పంచ్ స్థానాలు గెలుచుకోవడం జరిగిందని,గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక అప్పు లు 30 వేల కోట్లు చేయడంతో ప్రతినెల 5000 కోట్లు మిత్తి కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందన్నారు, బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ పార్టీ ఉద్యమంలో ఉద్యమకారులు సొంత డబ్బులు పెట్టి ఉద్యమాలు చేశారని బీఆర్ఎస్ పార్టీ అకౌంట్లో 900 కోట్లు డబ్బులు ఉన్నాయని వాటిపై పూర్తి విచారణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించడం జరిగిందన్నారు, ఫోన్ ట్యాపింగ్ కేసును కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవాలని, అక్రమాలకు పాల్పడ్డ బీఆర్ఎస్ నాయకులకు సిట్ నోటీసులు ఇస్తే వాటిని తప్పుదోవ పట్టించడం కోసమే రాస్తారోకోలు ధర్నాలు చేయడం జరుగుతుందని, బీఆర్ఎస్ బిజెపి రెండు ఒకటే అని ఆయన అన్నారు, అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎల్లం యాదవ్ కు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనశీపల్లి రోహిత్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మదనపల్లి రోహిత్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మ్యాడం బాలకృష్ణ,రాజు రెడ్డి, మైపాల్ రెడ్డి,గజవాడ నాగరాజు, ఎనిశెట్టి అశోక్, భైరం కుమార్, పుట్టి సందీప్, గణేష్, తోపాటు కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు,

## కమలాపూర్ తెలంగాణ జర్నలిస్టు యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**కమలాపూర్ ఫిబ్రవరి 04 మన వార్త ప్రతినిధి**హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ క్యాలెండర్ ను హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు చేతుల మీదుగా సింగపూర్ లో అతని ఇంటి వద్ద ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హుజరాబాద్ ఇన్చార్జి ఓడితల ప్రణవ్ బాబు క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం విలేకరులను ఆప్యాయంగా పలకరించి వారి మంచి చెడ్డలను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ విలేకరులు సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తారని ఇటు ప్రజలకు, అటు ప్రభుత్వానికి , వారదులుగా ఉంటున్నారని సమాజంలో విలేకరుల ప్రాముఖ్యతను ,గొప్పతనాన్ని, కొనియాడారు. అదేవిధంగా కమలాపూర్ పోలీస్ స్టేషన్ లోని సీ ఐ నవీన్ యాదవ్ చేతుల మీదుగా కూడా టీ జే యు కమలాపూర్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీ ఐ నవీన్ యాదవ్, ఎస్సైలు మధు, దిలీప్, ఏ సైలు, కానిస్టేబులు, టీ జే యు గౌరవ అధ్యక్షులు మౌటం కుమారస్వామి, అధ్యక్షులు పెరుక రమాకాంత్, ఉపాధ్యక్షులు పుల్ల రాజేష్, కార్యదర్శి పెండెం రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయక కార్యదర్శి జూపాక విక్రం, పీపుల్స్ డైరీ రిపోర్టర్ కుమ్మరి ప్రకాష్, పబ్లిక్ న్యూస్ రిపోర్టర్ ఎర్రం రమేష్, మనకలం రిపోర్టర్ యం డి సంధాని, గంటారావం రిపోర్టర్ కొలుగూరి లక్ష్మణ్, మేడారం న్యూస్ రిపోర్టర్ ఎర్రం రంజిత్, మన వార్త రిపోర్టర్ ఏలిమి రాజు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో మమేకమైన చెన్న మహేష్...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 17వ వార్డులో చెన్న మహేష్ బుధవారం రోజు ఉదయం సాయంత్రం విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిస్తూ , బిఆర్ఎస్ పార్టీ యొక్క ఔతన్యాన్ని చాటి చెప్తూ , గత కెసిఆర్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు , వృద్ధప్య , వితంతు , పెన్షన్లు , బతుకమ్మ చీరలు , కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ , ముఖ్యమంత్రి సహాయ నిధి ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలను వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి అందజేశామని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతూ ఈనెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో బ్యాలెట్ నెంబర్ 2 పై ఉన్న కారు గుర్తుపై ఓటు వేస్తామని , గతంలో మాకు చెన్న మహేష్ కరోనా మహమ్మారి సమయంలో ప్రజలకు అందు బాటులో ఉండి నిత్యవసర సరుకులు కూరగాయలతో పాటు బియ్యం పంపిణీ చేశారని , వార్డులో ఎవరు మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన సొంత డబ్బులు 5000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారని , వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకెళ్లగానే త్వరగా పరిష్కరించే వారిని , అలాంటి చెన్న మహేష్ కే మా అమూల్యమన ఓటు కారు గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వార్డు ప్రజలు ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చెన్న మహేష్ సతీమణి స్వాతి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 7వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గడపగడపకు ప్రచారం...



**-గెలిపే లక్ష్యంగా గీస మంజుల ఆనంద్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ లోని స్థానిక 7వ వార్డులో బుధవారం రోజు ఉదయం స్వతంత్ర అభ్యర్థి గీస మంజుల ఆనంద్ వార్డులో ప్రతి గడప గడపకు కలియ తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈనెల 11 తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో బ్యాలెట్ నెంబర్ 4 ఫుట్బాల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో ప్రధానంగా నెలకొని ఉన్న సమస్యలను నెరవేర్చే దిశగా పాటుపడతానని 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని తనకు సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు. 7వ వార్డు ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడమే బాధ్యతగా ముందుకు వెళ్తానని సమస్యలపై తన పోరాటం ఎప్పటికీ ఆపబోమని ఎక్కడ ఏ సమస్య వచ్చినా తాను ముందుండి ఆ సమస్యను పరిష్కరిస్తానని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడవ వాడు స్వతంత్ర అభ్యర్థి గీస మంజుల ఆనంద్ తో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా



**జహీరాబాద్, ఫిబ్రవరి 4 (మన వార్త):** వార్డు కౌన్సిలర్ గా గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా అని 16 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బరూర్ రాణెమ్మ దత్తాత్రి వార్డు ఓటర్లకు భరోసా ఇచ్చారు. జహీరాబాద్ మున్సిపల్ వార్డు నంబర్ 16 నుండి బిఆర్ఎస్ పార్టీ తరపున కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న బారూర్ రాణెమ్మ దత్తాత్రి బుధవారం ఇంటింటి కి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎలాంటి పదవులు లేనప్పుడే తన భర్త బరూర్ దత్తాత్రి ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని, అలాంటిది కౌన్సిలర్ గెలిపిస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తానని, అవసరమైన వీధులలో రోడ్లు, మురికి కాలువలు, వీధి లైట్లు ఏర్పాటు చేస్తానని అన్నారు. వార్డులో పుట్టిన ప్రతి బిడ్డకు 2 వేల రూపాయల చొప్పున బహుమతిగా ఇస్తానని, అల్లాన దగ్గర ఉన్న స్మశాన వాటికలో బోరు, నీటి తొట్టి, షెడ్డు, ప్రహరీ గోడ నిర్మిస్తానని వాగ్దానం చేశారు. కుల మతాలకతీతంగా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చొరవ తీసుకుంటానన్నారు. మన వార్డు అభివృద్ధి ధ్యేయంగా కౌన్సిలర్ పోటీలో ఉన్నానని ఆదరించి ఓటు వేసి గెలిపించాలని రాణెమ్మ దత్తాత్రి ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

## వనపర్తి రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు అండగా ఉంటాం




**-మాజీ మార్కెట్ ఛైర్మన్ గౌని బుచ్చారెడ్డి..**

**పెబ్బేరు.ఫిబ్రవరి04 (మన వార్త ప్రతినిధి)**పెబ్బేరు పట్టణంపై, రాజకీయంపై పూర్తి అనుభవం ఉన్న వాళ్లే ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు అని మాజీ మార్కెట్ ఛైర్మన్ గౌని బుచ్చారెడ్డి అన్నారు.బుధవారం పెబ్బేరులో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో పార్టీ అభ్యర్థుల వివరాలను వెల్లడించారు. పెబ్బేరు మున్సిపల్ ఎన్నికల్లో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున 6 మంది పోరులో తలపడనున్నారని తెలిపారు.4వ వార్డు నుంచి జయశ్రీ, 5వ వార్డు నుంచి శ్యామలమ్మ,7వ వార్డు నుంచి సురేష్, 8వ వార్డుకు గౌని బుచ్చా రెడ్డి, 11వ వార్డుకు ఫరీదా బేగం,12వ వార్డులో మేకల సుమతి పోటీలో ఉన్నట్లు తెలిపారు.తమ కౌన్సిలర్ అభ్యర్థుల గుర్తైన సింహం గుర్తు పై ఓటు వేసి తమను గెలిపిస్తే అభివృద్ధికి మరో రూపు తీసుకువస్తామని చెప్పారు. గతంలో సర్పంచ్ గా చేసిన అనుభవం ఉంది కనుక పట్టణ అభివృద్ధి కోసం కృషి చేస్తామని.. మున్సిపల్ ఛైర్మన్ సీటును సైతం తమ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ముందుగా ఆయన పట్టణానికి ప్రధాన ఆదాయ వనరైన సంత గురించి మాట్లాడారు.ఒక సక్రమమైన పద్ధతిలో కాకుండా అనవసర ఆలోచనలతో సంత వివాదాన్ని కొందరు తప్పుదోవ పట్టించారని చెప్పారు.సంత లేకపోతే పెబ్బేరు అభివృద్ధి శూన్యమని, ఎప్పటికైనా సంత పెబ్బేరుకే చెందాలని అన్నారు.ఒక వేళ సంత స్థలం ఎండోమెంటుదే అయితే అది మున్సిపాలిటీ లీజుకు తీసుకొని నిర్వహించాల్సి ఉంటుందని చెప్పారు.ఎవరైనా వ్యక్తులకు చెందిన భూమి అయితే భూమికి సంబంధించిన వారితో మాట్లాడి సంతను ఇక్కడే ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.పెబ్బేరుకు ఔటర్ రింగ్ రోడ్డు, వనపర్తి రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు అండగా ఉంటామని చెప్పారు.నాలుగైదు రోజుల నుంచి పట్టణ ప్రజల నుంచి సింహం గుర్తుపై ఎనలేని స్పందన వస్తోందని,దుర్గమ్మ తల్లి వాహనమైన సింహం గుర్తు తమకు రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.

## ఒక్క అవకాశం ఇయ్యండి అభివృద్ధి చేసి చూపిస్తా...



**-7వ వార్డు బిజెపి అభ్యర్థి యాట సంతోష వెంకటేష్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04** భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి యాట సంతోష వెంకటేష్ 7వ వార్డు నుండి మున్సిపాలిటీ ఎన్నికలలో కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉన్నామని , ఈనెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో బ్యాలెట్ నెంబర్ రెండు కమలం పువ్వు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బుధవారం రోజు ఉదయం సాయంత్రం ఏడవ వార్డులో ప్రతి ఇంటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. సందర్భంగా ఏడవ వార్డు అభ్యర్థి మాట్లాడుతూ 7వ వార్డు ఓటర్ మహాశయులు ఒక్క అవకాశం ఇచ్చి కౌన్సిలర్ గా నన్ను గెలిపిస్తే వార్డ్ ను అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. గతంలో ఉన్న పాలకులు ఎంతవరకు అభివృద్ధి చేశారని కనీసం మురికి కాల్వలు డ్రైనేజీలు సిసి రోడ్లు మంచినీటి సౌకర్యాలను పరిష్కరించ లేకపోయారని , వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని , కేంద్ర నుండి నిధులు తీసుకువచ్చి అయిన వీటన్నింటికీ తనను గెలిపిస్తే పరిష్కరిస్తానని అందుకు ఏడవ వార్డు ప్రజలు ఆలోచించి ఈసారి బిజెపి పార్టీకి మద్దతుగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

## మద్యం మత్తులో వాహనం నడిపితే కటకటాలే..

**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 4, మన వార్త ప్రతినిధి**సిద్దిపేట 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తికి కోర్టులో హాజరుపరిచారు. ఈ విచారణలో భాగంగా కోర్టు నిందితుడికి 5 రోజుల జైలు శిక్ష విధించడమైనది.నిందితుడికి జైలు శిక్ష: మిట్టపల్లి శ్రీకాంత్ అనే వ్యక్తి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు లో 5 రోజుల జైలుశిక్ష ,ఇప్పటివరకు 4 పెట్టి కేసులు ఉన్నందున బుధవారం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నందు హాజరు పరచగా మెజిస్ట్రేట్ 70 బి సీపీ యాక్ట్ లో అదనంగా మరో రెండు రోజులు కలిపి మొత్తం ఏడు రోజులు జైలు శిక్ష విధించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని, చలానాలు సకాలంలో చెల్లించాలని సూచించారు.ఇకపై పెట్టీ కేసుల్లో ఓపెన్ ప్రదేశాలలో మద్యంసేవించడం ,న్యూసెన్స్ చేయడం వాటిలో కూడా నిందితులను జైలుకు పంపడం జరుగుతుందని, కేవలం ఫైన్ తో వదిలిపెట్టకుండా, కఠిన శిక్షలు అమలు చేయడం ద్వారా నేరాల నియంత్రణే లక్ష్యంగా సిద్దిపేటపోలీసులుపనిచేస్తున్నారని తెలియజేశారు.

## సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీస్ జిల్లా చైర్మన్ మహమ్మద్ లాలా పెళ్లిరోజు శుభాకాంక్షలు



**-ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసిన మహమ్మద్ లాలా...**

**మన వార్త దినపత్రిక ఎల్లారెడ్డిపేట మండలం ఫిబ్రవరి:04** కరోనా టైంలో చాలామంది బాధిత కుటుంబాలను తన వంతు సహాయంగా కుటుంబాలను ఆదుకున్న మహమ్మద్ లాలా నిండు నూరేళ్లు పిల్లాపాపలతో చల్లగా ఉండాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నారు అదేవిధంగా అనాధ పిల్లలకు తన వంతు సహాయంగా ఈరోజు పెళ్లిరోజు సందర్భంగా నల్లగొండ జిల్లా, కోదాడ మండలం, టిబి పాలెం విలేజ్, అనాధ పిల్లలకు తన వంతు సహాయంగా 2000,రూపాయలను అందజేయడం జరిగినది మీరు మీ కుటుంబ సభ్యులు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని సుఖశాంతులతో జీవించాలని ఆ భగవంతున్ని కోరుచున్నాము మహమ్మద్ లాలా జిల్లా వ్యాప్తంగా పాలు గ్రామాలలోని తన వంతు సహాయంగా నిరుపేదలకు నిత్యవసర సరుకులు ఇస్తూ తన వంతు సహాయాన్ని అందజేశారు కొంతవరకు విముక్తులను చేస్తున్న మీరు నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటున్నా బాధిత కుటుంబ సభ్యులు

## ఆమనగల్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ ఘన విజయంసాధిస్తుంది



**కల్వకుర్తి. ఫిబ్రవరి 4 మన వార్తా ప్రతినిధి** గిడ్డంగుల మాజీ చైర్మన్ సాయి చంద్ రజిని. కర్తల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ ఆమనగల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించి, మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ఆమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ పీఠం బి ఆర్ ఎస్ పార్టీ కైవాసం ఆమనగల్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు లో జరిగిన ఇంటింటి ప్రచారంలో గిడ్డంగుల మాజీ చైర్మన్ రజిని సాయిచంద్ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్. అన్నారు. మూడవ వార్డు అంజలి రమేష్ విజయం కోసం గిడ్డంగుల మాజీ చైర్మన్ రజిని. సాయి చంద్ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్. రామ్ నుంతల సర్పంచ్ శీను నాయక్ బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రచారం చేపట్టారు.బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి అంజలి రమేష్ కు తమ అమూల్యమైన ఓటును 'కారు' గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, చాలా మున్సిపాలిటీలు కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచాయని. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో నాణ్యమైన సీసీ రోడ్లు, ఇంటింటికి నల్లా కనెక్షన్, విద్యుత్ దీపాలు, రింగ్ రోడ్,విద్యార్థులకు మెరుగైన విద్య కోసం ఎడ్యుకేషనల్ హబ్, మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు, కెసిఆర్ కిట్, ఇలా ఎన్నో పథకాలు అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ప్రజలంతా ఏకమై కారు గుర్తుకు ఓటు వేసి, మున్సిపాలిటీలోని బి.ఆర్.ఎస్. కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 7వ వార్డు అభ్యర్థి కుక్కదువు సోమయ్య గడపగడపకు ప్రచారం...



**-వార్డు అభివృద్దే ప్రధాన ఎజెండా...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పురపాలక సంఘం ఎన్నికలలో భాగంగా బుధ వారం రోజు ఉదయం సాయంత్రం అధికార పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుక్కదువు సోమయ్య , సతీమణి పద్మ , కొడుకు సునీల్ ప్రతి గడపగడపకు కలియ తిరుగుతూ వార్డులో ప్రధానంగా నెలకొని ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరికీ అందేలా కృషి చేస్తానని హామీ ఇస్తూ ఈనెల 11న జరగబోయే పురపాలకం ఎన్నికలలో బ్యాలెట్ నెంబర్ 1 హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 15 వ వార్డులో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం ఉద్ధృతం

**-చేయి గుర్తుపై ఓటు వేసి నక్క సంతోషి రాములు గౌడ్...**

**-గెలిపించాలని పిలుపు...**

**-ప్రజల ఆశీర్వాదంతో గజ్వేల్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం...**

**గజ్వేల్ ఫిబ్రవరి 04, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 15 వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ ప్రచార



జోరు పెంచింది.బుదవారం వార్డులోని పలు కాలనీల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి నక్క సంతోషి రాములు గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఓటర్లను నేరుగా కలుసుకొని హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా నక్క సంతోషి రాములు గౌడ్ మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆశీర్వాదంతో, పార్టీ కార్యకర్తల మద్దతుతో 15, వ వార్డు అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాలన అంటేనే ప్రజా పాలన అని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజల విశ్వాసం గెలుచుకుందని గుర్తుచేశారు. మున్సిపల్ ఎన్నికల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి, మున్సిపల్

## మేడారంలో తిరుగువారం జాతర



**తాడ్వాయి ఫిబ్రవరి 4 మనవార్త** మేడారం సమ్మక్క సారలమ్మ తిరుగువారం జాతర జరిపారు.సుమారుగా 5 లక్షల మందికి పైగా భక్తులు రావడం జరిగింది వారందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు గాని ,శానిటేషన్ గానీ రవాణా విషయంలో ఎటువంటి లోపం లేకుండా చర్యలు తీసుకున్నామని మేడారం మహా జాతరకు సుమారు రెండు కోట్ల మందికి పైగా భక్తులు వచ్చారని ఇంకా వారం రోజులపాటు భక్తులు వస్తారని మంత్రి సీతక్క గారు వెల్లడించారు.మేడారం జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారని అన్నారు.కానీ కొందరు దద్దమ్మలు కావాలని జాతరను తప్పుదోవపట్టించాలని కావాలని పెయిడ్ ఆర్టిస్టులను పెట్టీ చిల్లర వేషాలు వేశారని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు.మేడారం జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని కానీ జంపన్న వాగులో ఒకరు అనుకోకుండా నీటిలో మునిగి చనిపోవడం జరిగిందని అంతే తప్ప ఎలాంటి సంఘటనలు జరగలేదని మంత్రి సీతక్క అన్నారు.మేడారం మహా జాతరలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేని వెదవలు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అలాంటి వారికి కొంచమైనా సిగ్గుండాలిని సీతక్క అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలే అభ్యర్థులను గెలిపిస్తాయి...



**-మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మహిపాల్ రెడ్డి....**

**రామాయంపేట ఫిబ్రవరి 4 మన వార్త** ప్రతినిధరామాయంపేట మున్సిపల్ పరిధిలో 12 సీట్లు కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడం ఖాయమని మున్సిపల్ పై జెండా ఎగురుతుందని మున్సిపల్ ఎన్నికలు ఇంచార్జ్ మహిపాల్ రెడ్డి తెలిపారు, మున్సిపల్ పట్టణంలోని పదవ వార్డుల కాంగ్రెస్ అభ్యర్థి ఎనిశెట్టి శ్రీవాణి అశోక్ గుప్త ఎన్నికల ప్రచారం నిర్వహించారు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఓటర్లను ఓట్లు వేయాలంటు అభ్యర్థిస్తున్నారు, రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్తోనే సాధ్యమని మున్సిపల్ అభివృద్ధి కోసం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ కోట్ల రూపాయలు తీసుకువచ్చి అభివృద్ధి చేయడం జరుగుతుందని రామయంపేట అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు మున్సిపాలిటీలోని 12 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలోనే మహిళలకు ఉచిత బస్సు సన్న బియ్యం పంపిణీ రైతు రుణమాఫీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందించడం జరుగుతుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రామయంపేట మున్సిపాలిటీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని బ్రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలన్న నియోజకవర్గం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు మున్సిపాలిటీని అభివృద్ధి పరచడంతో పాటు అన్ని సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నారని అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, గజవాడ నాగరాజు, దేమే యాదగిరి,ఎనిశెట్టి అశోక్ గుప్తా, తోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా...



**-18వ వార్డు కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థి పాశం అమర్నాథ్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పురపాలక సంఘం పరిధిలోని స్థానిక 18వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి పాశం అమర్నాథ్ తన అనుచరులు కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం రోజు ఉదయం సాయంత్రం వార్డులో ప్రతి గడప గడపకు కలియ తిరుగుతూ వార్డులోని సమస్యలను అడిగి తెలుసు కుంటూ విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. అభివృద్దే శ్రేయస్సుగా భావించి వస్తున్నానని, తనను ఆశీర్వదించి 18వ వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని , ఈనెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో బ్యాలెట్ నెంబర్ 4 గ్యాస్ సిలిండర్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేయాలని స్థానిక ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. ప్రజా సేవకే ప్రాధాన్యత తాను కేవలం రాజకీయం చేయడానికి రాలేదని , ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని అమర్నాథ్ స్పష్టం చేశారు. వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. ప్రజల సమస్యే నా బాధ్యత అన్ని పార్టీలు ప్రధానం కాదని , నాకు వార్డు అభివృద్దే ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో స్వతంత్ర అభ్యర్థి పాశం అమర్నాథ్ తో పాటు తన బంధు వర్గం కుటుంబ సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 13 వ వార్డులో కారు గుర్తుకు ఓటేద్దాం అభివృద్ధికి బాట వేద్దాం



**కల్వకుర్తి.ఫిబ్రవరి 4 మన వార్తా ప్రతినిధి** మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సింగం విజయ్. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 13వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జావాజీ రామస్వామి యాదవ్ గెలుపు కోసం మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి. మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సింగం విజయ్ గౌడ్ సాయంత్రం జోరుగా ప్రచారం చేస్తూ ఈనెల 11న జరగబోయే ఎన్నికలలో కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థించారు.ఈసందర్భంగావారుమాట్లాడుతూ రాముడు ఏలిన రాజ్యంలోగాంధీ పుట్టిన దేశంలో జీవనం గడుపుతున్న మన ఓటు విలువను తెలుసుకొని నిజాయితీగా పనిచేసే 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జావాజీ రామస్వామి యాదవ్ ను గెలిపించాలని టిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే గెలుపుకు నాందిలా పనికొస్తాయని ఎంతో కష్టపడి ప్రజాసేవ చేసే నాయకులనిఎన్నుకోవాలనిపేర్కొన్నారు. 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జావాజీ రామస్వామి మాట్లాడుతూ తననుగెలిపిస్తేఅభివృద్ధిలక్ష్యంగాపనిచేస్తానని ,నిరంతరం వార్డు సమస్యలుతెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాననితెలిపారు.ఎల్లప్పుడూ వార్డులో అందుబాటులో ఉండి వార్డు అభివృద్ధికి సహకరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్. మధు. సాయి వినీల్. అనిల్. అఖిలేష్. రాహుల్. బిఆర్ఎస్ నాయకులు. 13వ వార్డు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు ఖాయం మెజార్టీ కోసం పోరాటం...




**-రామాయంపేట ఫిబ్రవరి 4 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపాలిటీలోని ఏడవ వార్డులో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గజవాడ నాగరాజు దాదాపు గెలుపు ఖాయమైనట్లు కనిపిస్తుంది ప్రచారంలో ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు ప్రచారంలో ఎక్కడ వెళ్లిన స్వచ్ఛందంగా ప్రజలే ఓటు వేస్తామంటూ ఆయన వెన్నంటూ తిరుగుతున్నారు గతంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొంది ఆ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన ఘనత రాజు దేనని రాజు ఉంటేనే వార్డు అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆయనను స్వాగతిస్తు ఘన నిరాజనాలు పలుకుతున్నారు, రామయంపేట్ మున్సిపల్ ఎన్నికలలో మొత్తం 12 వార్డులు కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందడం ఖాయమని రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్తోనే సాధ్యమని మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ కంకణ బదులు ఉన్నారని ఆయన తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రెండు సంవత్సరాలలోపే మున్సిపాలిటీని అభివృద్ధి పరచడం జరిగిందని రామాయంపేట నియోజకవర్గం కావాలన్నా తరలిపోయిన ప్రభుత్వ కార్యాలయాలు రావాలన్న మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మదనపల్లి రోహిత్ తోనే సాధ్యమని మున్సిపల్ పట్టణ ప్రజలంతా కూడా కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. మున్సిపల్ పట్టణంలోని ఏడవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు దాదాపు ఖరారైందని మెజార్టీ కోసమే ప్రచారం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మహిపాల్ రెడ్డి, సరాఫ్ యాదగిరి, రాధా కిషన్, తదితరులు పాల్గొన్నారు,

## ఒలింపియాడ్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు



**మంచిర్యాల, ఫిబ్రవరి 04 (మన వార్త ప్రతినిధి):**నేషనల్ ఒలింపియాడ్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కెఏటి (నాలెడ్జ్ ఆప్టిట్యూడ్ టెస్ట్) పరీక్షల్లో జిల్లాలోని బెల్లంపల్లి పట్టణానికి చెందిన శ్రీ చైతన్య పాఠశాల నుండి 22 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓ రాజేష్ ప్రకటనలో తెలిపారు. విజేతల్లో ఇందూరి జస్వంత్ (8వ తరగతి), డి లక్ష్మీ సిరి (7వ తరగతి), నాగచరణ్, గంగారామ్ (6వ తరగతి) విద్యార్థులు క్యాష్ అవార్డుతో పాటు గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్ సాధించారని తెలిపారు. 6,7,8 తరగతుల నుండి మొత్తంగా 22 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులను అభినందిస్తూ, ఇలాంటి మరెన్నో అద్భుతమైన విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎజిఎం అరవిందరెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ నాగరాజు, ప్రిన్సిపాల్ రాజేష్, డీన్ సతీష్, సి బ్యాచ్ ఇంచార్జ్ శ్రీనివాస్, ప్రైమరీ ఇంచార్జ్ సౌజన్య, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించాలి...

**-మైక్రో అబ్జర్వర్లకు సూచించిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04** ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలన జరపాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మైక్రో



అబ్జర్వర్లకు సూచించారు. బుధవారం రోజు మినీ మీటింగ్ హల్ లో ఎన్నికల సంఘం నిబంధనలు తుచా తప్పకుండా పాటిస్తూ జిల్లాలోని ఆరు మున్సిపాలిటీ లలో పోలింగ్ సరళిని సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరిపేందుకు వీలుగా నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చు కోవాలని , అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలిండం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా పోలింగ్ కు ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా అందినదా లేదా అన్నది పరిశీలించాలని , అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరు కోవాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా మాక్ పోలింగ్ నిర్వహించారా లేదా అన్నది పరిశీలించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయా అని చూసుకోవాలన్నారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ , ఎప్పటి కప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. శిక్షణ తరగతుల్లో సూచించిన అంశాలను చక్కగా అవగాహన చేసుకుని సమర్ధ వంతంగా విధులు నిర్వర్తించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఈ శిక్షణ తరగతుల లో మాస్టర్ ట్రైనర్లు నర్సిరెడ్డి , మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 16 వ వార్డులో యువ నాయకుడు రమాకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం ఉధృతం



**కల్వకుర్తి ఫిబ్రవరి 4 మన వార్తా ప్రతినిధి** చేయి గుర్తుపై ఓటు వేసి పసుల లలిత వెంకట్ రెడ్డిగెలిపించాలని పిలుపు నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపల్ 16 వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరు పెంచింది.బుధవారం వార్డులోని పలు కాలనీల్లో మార్కెట్ డైరెక్టర్ యువ నాయకుడు రమాకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 16వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి పసుల లలిత వెంకట్ రెడ్డి గెలుపు లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఓటర్లను నేరుగా కలుసుకొని హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆశీర్వాదంతో పార్టీ కార్యకర్తల మద్దతుతో 16వ వార్డు అభ్యర్థిగా పసుల లలిత వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీలో ఉన్నారని వారిని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ పాలన అంటేనే ప్రజా పాలన అని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాటప్రకారంఆరుగ్యారెంటీలను అమలు చేసి ప్రజల విశ్వాసం గెలుచుకుందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు 16వ వార్డు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## నాణ్యతకు అధిక ప్రాధాన్యతనిస్తూ లక్ష్యాలు సాధించాలి




**మంచిర్యాల, ఫిబ్రవరి 04 (మన వార్త ప్రతినిధి):**నిర్దేశిత లక్ష్యాల సాధనతో పాటు ముఖ్యంగా నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నాణ్యత గల బొగ్గును మాత్రమే వినియోగదారులు కోరుతున్నారని, ఈ దిశగా అన్ని రకాల చర్యలు తీసుకోవాల్సిందిగా సింగరేణి సిఎండి డి కృష్ణ భాస్కర్ సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన బొగ్గు ఉత్పత్తి, రవాణా, నాణ్యత తదితర అంశాలపై సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి కృష్ణ భాస్కర్ మాట్లాడుతూ, నేడు బొగ్గు మార్కెట్లో వినియోగదారులు తమకు అవసరమైన నాణ్యత గల బొగ్గును మాత్రమే స్వీకరిస్తున్నారని, కనుక బొగ్గు పరిమాణం కన్నా బొగ్గు నాణ్యతా ప్రమాణాల పెంపుదలకు గట్టి చర్యలు తీసుకోవాలని, ప్రతీ అధికారి, ఉద్యోగి ఈ దిశగా శ్రమిస్తేనే సంస్థకు భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఏడాది పలు కారణాల వల్ల నెలవారీ ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కొంత వెనుకబడి ఉన్నామని, అయినప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం చివరి వరకు ప్రతీ రోజూ కనీసం 2.20 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.40 లక్షల టన్నుల బొగ్గు రవాణా, 15.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఏరియాల జనరల్ మేనేజర్లు తమ ఏరియాల్లో సాగుతున్న ఉత్పత్తి ప్రక్రియను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్ డైరెక్టర్ ఎల్వి సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ కె వెంకటేశ్వర్లు, పర్సనల్, ఫైనాన్స్ డైరెక్టర్ గౌతమ్ పొట్రు, ఈ అండ్ ఎం డైరెక్టర్ ఎం తిరుమలరావు, కోల్ మూవ్ మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి వెంకన్న, కో ఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్ జిఎం టి శ్రీనివాస్, కార్పోరేట్ జిఎం లు, అన్ని ఏరియాల జిఎం లు, అధికారులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు



**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, ఫిబ్రవరి 04 (మన వార్త ప్రతినిధి):**విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణం, భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులను పరీక్షలకుహాసన్నద్ధం చేయాలని, 100 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని, సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అంతకుముందు మండలంలో టిజిఐఐసి సంబంధిత భూమిని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహశీల్దార్ శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయి...



**-మున్సిపల్ ఒకటవ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి లావణ్య....**

**రామాయంపేట ఫిబ్రవరి 4 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపల్ లోని ఒకటవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన లావణ్య తన ఇంటింటి ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు మీ వెంటే మేముంటాం అంటూ మహిళల సైతం ప్రచారంలో ఆమె తోడుగా నిలుస్తున్నారు, ఇంటింటా తిరుగుతూ ఆమె ఓటర్లను కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలంటూ అభ్యర్థిస్తున్నారు, రామాయంపేట మున్సిపల్ అభివృద్ధి చెందాలంటే మున్సిపల్ చైర్మన్ కాంగ్రెస్ కైవసం చేసుకుంటేనే అభివృద్ధి సాధ్యమని రామాయంపేట మున్సిపల్ పట్టణంలోని 12 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ సాకారంతో రామాయంపేట అభివృద్ధిలో పరుగులు తీస్తుందని రామాయంపేట మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా రాష్ట్రంలోనే ఒక ఆదర్శ మున్సిపాలిటీగా పేరందుతుందని ఆమె తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలలోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు తేవడం జరిగిందని పేదోడి సొంతింటి కల నెరవేరాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం తేవడం జరిగిందని మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని అన్నారు,

## పి.ఎం.శ్రీ నిధులను పాఠశాలలు వినియోగించుకోవాలి...

**-సంబంధిత అధికారులకు సూచించిన అదనపు కలెక్టర్ భాస్కర రావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04** పీ.ఎం.శ్రీ నిధులను పాఠశాలలకు తప్పక వినియోగించు కోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శబుధవారం రోజు మినీ మీటింగ్ హల్ లో పీఎంశ్రీ పాఠశాలలకు మంజూరైన



నిధులను నిబంధనల మేరకు వినియోగించాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , హెడ్మాస్టర్లకు , ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమావేశంలో అన్నారు. పీఎంశ్రీ పథకం పరిధిలో ఉన్న పాఠశాలలలో యోగా , సైన్స్ , గణిత ప్రయోగాలకు కావలసిన పరికరాల కొనుగోలు , విద్యార్థులకు విజ్ఞాన , పరిశ్రమల అవగాహన పర్యటనలు , కళలు□హస్తకళల వంటి సహపాఠ్య , పాఠ్యేతర కార్యక్రమాల నిర్వహణ కోసం మంజూరైన నిధులను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లా లో పి.ఎం.శ్రీ కింద 25 పాఠశాలలకు గ్రాంట్ లకు సంబంధించిన బిల్లులు ఆన్లైన్ లో సమర్పించాలని , ట్రెజరీ అధికారులు నిబంధనల మేరకు త్వరగా మంజూరు చేయాలని ఆదేశించారు. పీ.ఎం.శ్రీ పాఠశాలల్లో అన్ని కార్యక్రమాలు నిర్ణీత కాల వ్యవధిలో సక్రమంగా అమలయ్యేలా ప్రధానోపాధ్యాయులతో నిరంతర సమన్వయం పాటించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు. జిల్లాలో ప్రి మెట్రిక్ ఉపకార వేతనాలకు తక్కువగా దరఖాస్తు చేసుకున్నారని , అర్హత గల వారు అందరినీ దరఖాస్తు చేయించాలని ఆదేశించారు. త్వరలో పాఠశాలల వారీగా సమీక్షించడం జరుగుతుంది అని తెలియచేశారు. ప్రతీ పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడిని నోడల్ అధికారిగా నియమించి , యుద్ధ ప్రాతిపదికన ఉపకార వేతనాల దరఖాస్తులు పూర్తి చేయాలని కోరారు. జిల్లాలో ఏటిసి లు గా మార్చిన ఐటిఐ లలో వచ్చిన కొత్త కోర్సుల గురించి విద్యార్థులకు తెలియజేయాలన్నారు. మార్చి నెలలో దేశవ్యాప్తంగా 3 వ తరగతి విద్యార్థులకు జరిపే యఫ్ ఎల్ ఎస్ (ఫౌండేషనల్ లర్నింగ్ స్టడీ) మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సత్యనారాయణ ట్రెజరీ అధికారి మోహన్ , అదనపు సాంఘిక సంక్షేమ అధికారి , మండల విద్యాధికారులు , పీ.ఎం.శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , సెక్టోరియల్ అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి



**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్....**

**మంచిర్యాల, ఫిబ్రవరి 04 (మన వార్త ప్రతినిధి):** రెండవ సాధారణ మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా ఫిబ్రవరి 11న జరుగనున్న పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పిఓ, ఏపిఓ లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రెండవ సాధారణ మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో కేటాయించబడిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలోని ప్రతి అంశం తెలిసి ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్‌హోగోప్యత నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు. ఇతరులకు బదులుగా ఓటు వేయడం, ఒకటికి మించి ఓటు వేయడం జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని, పోలింగ్ ముగిశాక తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలపై శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ అధికారులకు కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, లైటింగ్, ఫ్యాన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు మినహాయింపు కోరినట్లయితే ఆమోదించడం జరుగుతుందని, మిగతా వారికి అత్యవసర ఆరోగ్య పరిస్థితులు, ఇతర ఇబ్బందులు తలెత్తితే తప్ప పోలింగ్ విధులలో మినహాయింపు ఉండదన్నారు. ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, 12న రీ పోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13న ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ అన్వేష్, మాస్టర్ ట్రైనర్ హరిప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మిషన్ 10తో పదో తరగతి విద్యార్థులకు ప్రోత్సాహం...



**-వల్లంపట్ల ప్రభుత్వ పాఠశాలలో పోస్టర్ ఆవిష్కరణ..**

**ఇల్లంతకుంట, ఫిబ్రవరి 04 (మనవార్త ప్రతినిధి);** ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఆధ్వర్యంలో 'మిషన్ 10వ తరగతి'పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుస గోవర్ధన్,ఉపాధ్యాయులు,పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ అనిల్,ఎగ్జిక్యూటివ్‌లు కొమురయ్య,రాకేష్ హాజరై విద్యార్థులు పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ యువకుడు బోయిన రంజిత్ మాట్లాడుతూ విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి లక్ష్యసాధనకు దోహదపడే కార్యక్రమమని ఉపాధ్యాయులు తెలిపారు.

## స్వతంత్ర అభ్యర్థి పోటీ నుండి విరమణ కాంగ్రెసు అభ్యర్థికి మద్దతు..



**జమ్మికుంట, ఫిబ్రవరి 04( మన వార్త ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా కీలక నిర్ణయం 8వ వార్డ్ రెబల్ అభ్యర్థిత్వం నుంచి ఉపసంహరణ..కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ప్రకటించిన రెబన్ అభ్యర్థి తూర్పటి లింగయ్య. జరగబోయే 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 నేపథ్యంలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన తూర్పటి లింగయ్య కీలక రాజకీయ నిర్ణయం తీసుకున్నారు. రెబల్ అభ్యర్థిగా పోటీలో ఉన్న తూర్పటి లింగయ్య బుధవారం అధికారికంగా తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు,పార్టీ ఐక్యత, క్రమశిక్షణను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తూర్పటి లింగయ్య తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తూర్పటి లింగయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఆదేశాలు తనకు శిరోధార్యమని తెలిపారు. పార్టీ బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని, వ్యక్తిగత ఆశయాలకన్నా పార్టీ విజయం ముఖ్యమని చెప్పారు. అందుకే రెబల్ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొని, కాంగ్రెస్ పార్టీ అధికారికంగా బలపరిచిన అభ్యర్థిని గెలిపించేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారిక అభ్యర్థి విజయం కోసం ఇంటి ఇంటి ప్రచారం, కార్యకర్తల సమన్వయం, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై ప్రచారం నిర్వహిస్తానని తూర్పటి లింగయ్య హామీ ఇచ్చారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అందరూ ఏకతాటిపై నిలబడి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వొడితల ప్రణబ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ క్రమశిక్షణ, ఐక్యతకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. తూర్పటి లింగయ్య తీసుకున్న నిర్ణయం పార్టీకి బలాన్ని చేకూరుస్తుందని, ఇది ఇతర నాయకులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయం కోసం పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పలువురు ముఖ్య నాయకులు,వార్డు స్థాయి కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు. తూర్పటి లింగయ్య నిర్ణయాన్ని వారు స్వాగతిస్తూ, పార్టీ విజయం కోసం కలిసి పనిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు. 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా మారే దిశగా ఈ పరిణామం కీలకంగా మారిందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

**-మధిర మున్సిపాలిటీ 1,8 వార్డులోని అభ్యర్థులకు ప్రజలకు అవగాహన...**

**-కార్యక్రమంలో తెలియజేసిన సీఐ రమేష్....**

**మధిర, ఫిబ్రవరి4( మన వార్త)** మధిర మున్సిపాలిటీ ఈనెల 11వ తారీకున నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని వివాదాలు కు దూరంగా ఉంటూ అందరూ సహకరించాలి అని సీ ఐ రమేష్ అన్నారు. ఈరోజు మధిర మున్సిపాలిటీ జిలుగుమాడు హైస్కూల్ నందు నిర్వహించిన 1 ,8 వ వార్డుల మున్సిపల్ ఎన్నికల అవగాహన సదస్సులో జ× రమేష్




మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అన్ని వర్గాలు సహకరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా 1,8 వార్డులలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువతతో పోలీసులు సమావేశం నిర్వహించారు. ఎలాంటి గొడవలు, ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పోలీసు శాఖకు సహకరించాలని, ఎన్నికల సమయంలో చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సిఐ రమేష్ సూచించారు. అదేవిధంగా మధిర టౌన్ ఎస్ఐ కిషోర్ మాట్లాడుతూ, ఎన్నికల వేళ శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరు ప్రవర్తించినా, గొడవలకు ప్రేరేపించినా వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్టాన్ని అతిక్రమించిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగలని, ప్రజలందరూ సమన్వయం పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపించేందుకు సహకరించాలని పోలీసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లూ కోర్ట్ ప్రసాద్, హోంగార్డ్ మధు, కానిస్టేబుల్ సైదులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ సమీపంలో వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక నిఘా



**ఎల్కతుర్తి పిబ్రవరి 04 మనవార్త ప్రతినిధి** ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ సమీపంలో బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా విస్తృత స్థాయిలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఎస్పై ఏ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్ఐ ఉబేదుల్లా ఆధ్వర్యంలో స్టేషన్ కానిస్టేబుల్స్‌తో కలిసి ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు ఉపయోగించి ముఖ్యంగా ద్విచక్ర వాహన చోదకులపై ప్రత్యేక దృష్టి సారించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై డ్రైవర్లకు అవగాహన కల్పిస్తూ, రోడ్డు భద్రతకు సంబంధించిన పలు ముఖ్య సూచనలు ఎస్ఐ ఉబేదుల్లా వివరించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, వేగ నియంత్రణ పాటించడం, ట్రాఫిక్ నిబంధనలు గౌరవించడం, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయరాదని పోలీస్ అధికారులు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహన చోదకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ, పలువురికి చాలన్లు విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉబేదుల్లా మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల సహకారం అత్యంత అవసరమని, ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు. పోలీస్ శాఖ చేపడుతున్న ఈ చర్యలతో ఎల్కతుర్తి మండల కేంద్రంలో రోడ్డు భద్రతమరింతమెరుగుపడుతుందనిస్థానికులుఅభిప్రాయపడుతున్నారు.

## 10వ వార్డులో మార్పుకు నాంది సంగీత శ్రీకాంత్ ప్రజా ప్రస్థానం

**-సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సంగీత శ్రీకాంత్ ప్రజా ప్రస్థానం...**

**వేములవాడ ఫిబ్రవరి 04 (మన వార్త)** వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 10వ వార్డు అభ్యర్థి సిరిగిరి సంగీత



శ్రీకాంత్ ఇంటింటా ప్రచారం ద్వారా ప్రజల్లోవిశేషస్పందనపొందుతున్నారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇస్తూ ముందుకు సాగుతున్న ఆయన ప్రచారం వార్డులో ప్రత్యేక ఆకర్షణగా మారింది. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధితో పాటు పేదలు, మహిళలు, యువత సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని సంగీత శ్రీకాంత్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలను వివరించిన ఆయన, పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు. 10వ వార్డులో మార్పు కోరుతున్న ప్రజల ఆశలతో కాంగ్రెస్ శిబిరం మరింత బలపడుతున్నట్టు ప్రచారం ద్వారా స్పష్టమవుతోంది.

## అవకాశమిస్తే 24 వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా..



**-బిజెపి అభ్యర్థి రాపల్లి శ్రీధర్ హామీ...**

**వేములవాడ ఫిబ్రవరి 04 (మన వార్త)** వేములవాడ మున్సిపాలిటీ 24వ వార్డు అభివృద్ధిలో వెనుకబడి ఉండటం బాధాకరమని, తనకు ఒక్క అవకాశం ఇస్తే వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బిజెపి అభ్యర్థి రాపల్లి శ్రీధర్ అన్నారు. బుధవారం ఆయన వార్డులోని పలు వీధుల్లో ప్రచారం నిర్వహించి కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ.. వార్డులో రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉందని, తాను గెలిచిన వెంటనే రోడ్ల అభివృద్ధికి పెద్దపీట వేస్తానని తెలిపారు. ప్రతి ఇంటికి సురక్షితమైన మినరల్ వాటర్ అందించే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గతంలో సుభాష్ నగర్ తొమ్మిదో వార్డు కౌన్సిలర్ గా సేవలందించానని,తాను లయన్స్ క్లబ్ ద్వారా అనేక సామాజిక సేవలు అందించి ప్రజల మన్ననలు పొందానని గుర్తుచేశారు. గత కొద్ది రోజులుగా 24 వార్డులో ఒంటరిగానే ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నాను..ప్రజలందరూ నన్ను తమ ఇంటి కొడుకులా, అన్నలా భావిస్తున్నారు. మీ ఇంట్లో ఒక వ్యక్తిలా సేవ చేసేందుకు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి" అని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఈసారి మరింత హాట్‌గా

## ‘లస్ట్ స్టోరీస్’ సీజన్ 3 టీజర్ రిలీజ్..!




**హైదరాబాద్** నెట్‌ఫ్లిక్స్ వేదికగా సంచలనం సృష్టించిన బోల్డ్ ఆంథాలజీ సిరీస్ ‘లస్ట్ స్టోరీస్’ ఇప్పుడు మూడో సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా ‘లస్ట్ స్టోరీస్ 3’ ఫస్ట్ లుక్ టీజర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. టీజర్ చూస్తే.. గత రెండు సీజన్ల కంటే ఈ సీజన్ మరింత హాట్‌గా, బోల్డ్ కంటెంట్‌తో రూపొందినట్లు తెలుస్తోంది. ఈ క్రేజీ సిరీస్‌ను విక్రమాదిత్య మోత్వానే, కిరణ్ రావు, విశాల్ భరద్వాజ్, శకున్ బాత్రా అనే నలుగురు ప్రముఖ దర్శకులు తెరకెక్కిస్తున్నారు. మానవ సంబంధాల్లోని సంక్లిష్టత, ప్రేమ, శృంగారం, భావోద్వేగాల మధ్య జరిగే సంఘర్షణలను నాలుగు వేర్వేరు కథల రూపంలో ఈ సీజన్‌లో చూపించనున్నట్లు తెలుస్తోంది. ఈ మూడో సీజన్‌లో భారీ తారాగణం అలరించబోతోంది. ప్రధాన పాత్రల్లో రాధికా ఆప్టే, కొంకణా సేన్ శర్మ, విజయ్ వర్మ, అలీ ఫజల్, అదితి రావు హైదరీ, సిద్ధార్థ్, రాధికా మదన్ వంటి ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. 2018లో వచ్చిన తొలి సీజన్ కియారా అద్వానీ నటనతో భారీ చర్చకు దారి తీసింది. 2023లో విడుదలైన రెండో సీజన్ తమన్నా, విజయ్ వర్మల కెమిస్ట్రీతో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పుడు అదే స్థాయిలో కాకుండా, మరింత బోల్డ్‌గా మూడో సీజన్ రూపొందుతున్నట్లు టీజర్ ద్వారా స్పష్టమవుతోంది. 2026లో ఈ సిరీస్ స్ట్రీమింగ్‌కు రానుందని సమాచారం. టీజర్ విడుదలతోనే సోషల్ మీడియాలో ‘లస్ట్ స్టోరీస్ 3’ ట్రెండింగ్‌లోకి వచ్చింది. గత సీజన్లకు వచ్చిన స్పందనను దృష్టిలో ఉంచుకుంటే.. ఈసారి కూడా ఈ సిరీస్ ఓటీటీలో సంచలనాలు సృష్టించే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# మరోసారి యాక్షన్ మోడ్‌లో ఆనంద్ దేవరకొండ..




**హైదరాబాద్** యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త యాక్షన్ థ్రిల్లర్ ‘తక్షకుడు’ టీజర్ తాజాగా విడుదలైంది. గతంలో ‘మిడిల్ క్లాస్ మెలోడీస్’ వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాన్ని అందించిన దర్శకుడు వినోద్ అనంతోజు, ఆనంద్ దేవరకొండ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. విడుదలైన టీజర్‌ను బట్టి చూస్తే ఈ చిత్రం పక్కా రివెంజ్ డ్రామాగా రూపొందినట్లు స్పష్టమవుతోంది. పెళ్లయిన రోజే తన కుటుంబాన్ని కోల్పోయి, తీవ్ర గాయాలతో అడవిలో పడి ఉన్న యువకుడిని స్థానికులు కాపాడటం, ఆ తర్వాత తన జీవితాన్ని నాశనం చేసిన వారిపై అతడు ప్రతీకారం తీర్చుకోవడమే ఈ సినిమా కథాంశంగా కనిపిస్తోంది. టీజర్‌లో చూపిన ఎమోషనల్ కట్‌లు, యాక్షన్ సన్నివేశాలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. ఈ చిత్రంలో ఆనంద్ దేవరకొండ ఇప్పటివరకు కనిపించని విధంగా చాలా ఇంటెన్స్, సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఆయన బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ పూర్తిగా కొత్త అవతారంలో ఉండటంతో అభిమానులను ఆకట్టుకుంటోంది. యాక్షన్ సన్నివేశాల్లో ఆయన పెర్ఫార్మెన్స్ సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలవనుందని టీజర్ చూస్తేనే అర్థమవుతోంది. ఇక ‘లాపతా లేడీస్’ ఫేమ్ నితాన్షీ గోయల్ ఈ చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతుండగా, కాలకేయ ప్రభాకర్ కీలకమైన ప్రతినాయక పాత్రలో నటిస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని నేరుగా ఓటీటీలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా తెలుగుతో పాటు ప్రధాన భారతీయ భాషల్లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుందని సమాచారం. టీజర్ విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆనంద్ దేవరకొండ కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా ‘తక్షకుడు’ నిలవనుందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. యాక్షన్, ఎమోషన్, రివెంజ్ డ్రామా మేళవింపుతో రూపొందుతున్న ఈ సినిమా ఓటీటీ ప్రేక్షకుల్లో ఎలాంటి స్పందన తెచ్చుకుంటుందో చూడాలి

## భారత కుర్రాళ్ల విశ్వరూపం.. 10వ సారి వరల్డ్ కప్ ఫైనల్లోకి చేరి

# రికార్డ్ క్రియేట్ చేసిన టీమిండియా



అండర్-19 వరల్డ్ కప్ 2026 రెండో సెమీఫైనల్‌లో భారత్ సంచలన విజయం సాధించింది. అఫ్గానిస్థాన్ నిర్మించిన 311 పరుగుల భారీ లక్ష్యాన్ని టీమిండియా కుర్రాళ్లు ఊపిరి బిగబట్టే ఉత్కంఠ లేకుండా ఛేదించేశారు. ఈ గెలుపుతో భారత్ రికార్డు స్థాయిలో 10వ సారి అండర్-19 ప్రపంచకప్ ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. అఫ్గాన్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి చరిత్రలోనే భారత్‌పై అత్యధిక స్కోరు సాధించినా, మన బ్యాటర్ల ముందు అది తలవంచక తప్పలేదు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అఫ్గానిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 310 పరుగులు చేసింది. అండర్-19 వరల్డ్ కప్ చరిత్రలో భారత్‌పై ఏ జట్టు కూడా ఇంత భారీ స్కోరు చేయలేదు. అఫ్గాన్ ఇన్నింగ్స్‌లో ఇద్దరు ఆటగాళ్లు సెంచరీలతో కదం తొక్కారు. ఫైసల్ షినోజాదా 93 బంతుల్లో 110 పరుగులు చేయగా, ఉజైరుల్లా నియాజై 86 బంతుల్లో 101 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 148 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. భారత బౌలర్లలో దీపేష్ దేవేంద్రన్, కనిష్క చౌహాన్ చెరో రెండు వికెట్లు తీసినా పరుగులు ధారాళంగా సమర్పించుకున్నారు. 311 పరుగుల లక్ష్యం అంటే సామాన్యమైన విషయం కాదు. కానీ భారత ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఈ లక్ష్యాన్ని చాలా చిన్నదిగా చేసేశాడు. కేవలం 24 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న వైభవ్, మొత్తం 9 ఫోర్లు, 4 సిక్సర్లతో 68 పరుగులు చేసి అఫ్గాన్ బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీశాడు. మొదటి 10 ఓవర్లలోనే భారత్ 91 పరుగులు చేసి అఫ్గానిస్థాన్‌ను ఒత్తిడిలోకి నెట్టింది. ఆరంభంలో వైభవ్ చూపిన వేగం, భారత్‌కు రన్ రేట్ భయం లేకుండా చేసింది. వైభవ్ అవుట్ అయిన తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ ఆయుష్ మాత్రే బాధ్యతాయుతంగా ఆడాడు. ఆరోన్ జార్జ్‌తో కలిసి రెండో వికెట్‌కు 114 పరుగులు జోడించాడు. ఆయుష్ 59 బంతుల్లో 62 పరుగులు చేసి వెనుదిరగ్గా, ఆరోన్ జార్జ్ మరోవైపు అఫ్గాన్ బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. క్లాసిక్ షాట్లతో అలరించిన జార్జ్, 104 బంతుల్లో 115 పరుగులు చేసి భారత్ విజయాన్ని ఖాయం చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 15 ఫోర్లు, 2 సిక్సర్లు ఉన్నాయి. చివర్లో విహాన్ మల్హోత్రా (38 నాటౌట్) లాంఛనాన్ని పూర్తి చేశాడు. భారత్ 41.1 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది.

# సౌతాఫ్రికాపై టీమిండియా గ్రాండ్ విక్టరీ



టీ 20 ప్రపంచకప్-2026 సన్నాహకాల్లో భాగంగా నవీముంబై వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో టీమిండియా విక్టరీ సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో ఆరు వికెట్లు నష్టపోయి 240 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం ఛేదనలో సౌతాఫ్రికా ఏడు వికెట్లు కోల్పోయి 210 పరుగుల వద్దే నిలిచింది. సౌతాఫ్రికా బ్యాటర్లలో ఐదెన్ మార్‌క్రమ్ 38 పరుగులు, ర్యాన్ రెకెల్‌టెన్ 44 పరుగులు చేశారు. భారత్ ఇన్నింగ్స్‌లో ఇషాన్ కిషన్ 20 బంతుల్లోనే రెండు ఫోర్లు, ఏడు సిక్సర్లు బాది 53 పరుగులు సాధించాడు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ (18 బంతుల్లో 24) స్థాయికి తగ్గట్లు రాణించలేకపోయాడు. వీరిద్దరు ధనాధన్ దంచికొట్టి రిటైర్డ్ అవుట్‌గా వెనుదిరిగారు. ఇక మూడో స్థానంలో వచ్చిన తిలక్ వర్మ 19 బంతుల్లోనే మూడు ఫోర్లు, మూడు సిక్సులు బాది 45 పరుగులు సాధించాడు. అయితే, ప్రొటీస్ పేసర్ మార్కో యాన్సెన్ బౌలింగ్‌లో బౌల్డ్ అయిన తిలక్ హాఫ్ సెంచరీ చేయకుండానే పెవిలియన్ చేరాడు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు నష్టపోయిన టీమిండియా 240 పరుగుల మేర భారీ స్కోరు సాధించింది. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో యాన్సెన్, కార్బిన్ బాష్, అన్రిచ్ నోర్జే, క్వెనా మఫాకా తలా ఒక వికెట్ పడగొట్టారు. కాగా భారత్- శ్రీలంక వేదికలుగా ఫిబ్రవరి 7 నుంచి టీ20 ప్రపంచకప్ మొదలుకానుంది. ఇందులో భాగంగా టీమిండియా తొలి రోజు పసికూన అమెరికాతో తలపడుతుంది. ఇదిలా ఉంటే.. టీ20 ప్రపంచకప్-2024 ఫైనల్లో సౌతాఫ్రికాను ఓడించి టీమిండియా జగజ్జేతగా అవతరించిన సంగతి తెలిసిందే.




Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించండి

**-1 కోటి రూపాయలతో తిప్పాపూర్ జంక్షన్ అభివృద్ధి...**
**-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**
**-వేములవాడ పట్టణంలో పలు వార్డుల్లో ప్రచారం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ విప్...**
**-7,8,23 వార్డులలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన విప్...**

**వేములవాడ ఫిబ్రవరి 04 (మన వార్త)**మున్సిపల్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు..బుధవారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని 01,07,08,09,23,28, వార్డుల్లో గడప గడపకూ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు..అనంతరం 07,08,23 వార్డుల్లో పార్టీ కార్యాలయాలను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు..వారు మాట్లాడుతూ ఈ నెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు..రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది, వేములవాడ లో మీ బిడ్డగా నేను ఎమ్మెల్యే గా ఉన్నాను పట్టణంలో, రాజన్న ఆలయం అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని,అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు..గతంలో బీజేపీ,బీఆర్ ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చారని,గతంలో వారికి అవకాశం ఇస్తే వేములవాడ పట్టణ అభివృద్ధిని విస్మరించరని,ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చేసిన అభివృద్ధి పనులను బేరీజు వేసుకోవాలన్నారు..రాజన్న ఆలయాన్ని 4 ఎకరాల విస్తరణలో అభివృద్ధి చేస్తున్నామని,ఒక కన్ను రాజన్న ఆలయం ఇంకో కన్ను పట్టణ అభివృద్ధిగా ముందుకు పోతున్నమని వెయ్యి సంవత్సరాల పాటు ఉండేలా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం అన్నారు..50 ఏళ్ల రాజన్న భక్తులు,పట్టణ ప్రజలు ఎదురు చూస్తున్న రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా సాగుతున్నాయని,ప్రజలు కోరుకొనే విధంగా అభివృద్ధి చేస్తున్నాం అన్నారు..తిప్పాపూర్ అభివృద్ధికి ప్రత్యేక కృషి తిప్పాపూర్ అభివృద్ధికి ప్రత్యేక కృషిచేస్తానని విప్ తెలిపారు..వేములవాడ పట్టణానికి తిప్పాపూర్ ముక్కు లాంటిదని మనిషి కి ముక్కు ఎంత అందమో వేములవాడ కు తిప్పాపూర్ అలాంటిదని అన్నారు..గతంలో తిప్పాపూర్ బస్ స్టాండ్ తరలిస్తాం అంటే నేను మొదటగా అడ్డుకున్నానని తెలిపారు..బీజేపీ వారు కనీసం అడ్డుకునే ప్రయత్నం చేయలేదని విమర్శించారు..ఇటీవల తిప్పాపూర్ లో 1 కోటి రూపాయలతో నూతన జంక్షన్ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు..తిప్పాపూర్ బస్ స్టాండ్ ను త్వరలోనే నూతన శోభ సంతరించుకునెల అభివృద్ధి చేస్తామన్నారు..ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు.. మేము నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం అన్నారు..గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని,మేము రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తున్నాం అన్నారు.దేశంలో ఉన్న ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ లో మాత్రమే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం అన్నారు..గతంలో పేద ప్రజలు నెలకు 1000 రూపాయల కరెంట్ బిల్లు కట్టే పరిస్థితి ఉండేదని మేము నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం అన్నారు..మహిళలు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా ఉచితంగా ప్రయాణం చేస్తున్నామని తెలిపారు..పట్టణ ప్రజలు మీకు విజ్ఞప్తి చేస్తున్నాను, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి, మీ వార్డు అభివృద్ధి చేసే బాధ్యత నాదన్నారు..మున్సిపల్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ కి వేయాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నారు వేములవాడ ఎమ్మెల్యే గా నేను మీకు అండగా ఉన్న ,నాకు చెయ్యి తిరిగే విధానంగా అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించలని పిలుపునిచ్చారు..



## పోటీ చేసే అభ్యర్థులు లక్షమించి ఖర్చు చేయరాదు..

**-ఎన్నికలలో పోటీ చేస్తున్న 2వ సాధారణ ఎన్నికలు 2026 అభ్యర్థులకు అవగాహన...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 04( మన వార్త ప్రతినిధి):** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీలో పోటీచేస్తున్న అభ్యర్థులకు సాధారణ ఎన్నికలపై అవగాహన కల్పించారు. బుధవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎన్నికల ప్రచారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జితేందర్ రెడ్డి, జిల్లా వ్యయ పరిశీలకులు మనోహర్ లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. పోటీ చేసే అభ్యర్థులు లక్ష మించి ఖర్చు చేయరాదని, ప్రచారం చేసే అభ్యర్థుల వద్ద రూ 10,000 మించి ఉండరాదని వారు వివరించారు. ఏజెంట్ లపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని వారు కోరారు. పట్టణ సిఐ రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వాహనానికి, సౌండ్ బాక్స్ లకు, ర్యాలీలకు కావాల్సిన అనుమతుల గురించి పూర్తిగా వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడి, ఆర్ వో లు తదితరులు పాల్గొన్నారు.




## జమ్మికుంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిఆర్ఎస్‌లో చేరిక..



**జమ్మికుంట, ఫిబ్రవరి 04( మన వార్త ప్రతినిధి ):**జమ్మికుంట మున్సిపాలిటీలోని 30వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చంద్రగిరి శ్రీనివాస్‌తో పాటు బుచ్చయ్య, సర్వర్ పాషా, సజ్జు, లింగరావు, నీలం సురేందర్, విక్కీ సందీప్, ఆనంద్‌లు కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వీరిని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, జమ్మికుంట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ గెలిచే పరిస్థితి పూర్తిగా కోల్పోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజల్లో కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత నెలకొందని పేర్కొన్నారు 30వ వార్డ్ లో రవీందర్ రావు ని గెలిపిస్తామని ప్రతిజ్ఞ చేసారు. అలాగే, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతిసారి అసెంబ్లీలో తన గొంతును బలంగా వినిపిస్తున్న నాయకుడని ప్రశంసించారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనని అన్నారు.రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థాయిల్లో విజయం సాధించబోతుందని, తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల తరపున అహర్నిశలు పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీకే తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మున్సిపల్ చెర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట పట్టణ 30వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి రవీందర్ రావు, సీనియర్ నాయకులు చొక్కా రంజిత్ పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో బిఆర్ఎస్‌కు షాక్..



**జమ్మికుంట/హుజురాబాద్, ఫిబ్రవరి 04( మన వార్త ప్రతినిధి):**హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పట్టణంలోని 30వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు మరియు దిల్ శ్రీనివాస్ తో పాటు తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.- వార్డు అభివృద్ధి కోసమే ఈ నిర్ణయం...ఈ సందర్భంగా కేసరి మధుకర్ రావు మాట్లాడుతూ వార్డు ప్రజలకు మెరుగైన సేవలందించడానికి, అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికే అధికార కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో 30వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి రొంటాల సుహాసి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.- ప్రజా సంక్షేమమే ధ్యేయం...మొత్తం 1106 ఓట్లు ఉన్న ఈ వార్డులో ప్రతి కుటుంబంతో మధుకర్ రావుకు విడదీయలేని అనుబంధం ఉంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిరుపేదలకు చేరవేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ముఖ్యంగా సుమారు 170 మంది అర్హులకు కొత్త రేషన్ కార్డులు ఇప్పించడంలో కృషి చేశారు. వృద్ధులు, వితంతువులకు చేదోడుగా నిలుస్తూ పెన్షన్లు మంజూరు చేయించారు. నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో చొరవ చూపారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో వార్డు సభ్యులు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న సమయంలో, ప్రాణాలకు తెగించి వారికి నిత్యావసర వస్తువులు, వైద్య సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. “ఆపద“ అని పిలిస్తే చాలు, సమయం ఏదైనా సరే “నేనున్నాను“ అంటూ ముందువరుసలో నిలబడటం ఆయన నైజం.ఎవార్డులో ఏ చిన్న సమస్య వచ్చినా “పదండి చూద్దాం“ అంటూ కార్యకర్తలను, ప్రజలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగే మధుకర్ రావు సేవలను స్థానిక ప్రజలు కొనియాడుతున్నారు.సంక్షేమ పథకాలే లక్ష్యంగా...ఎకాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మాధుకర్ అన్నారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్ల మంజూరు, ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, సిసి రోడ్లు, విద్యుత్ స్తంభాలు, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా,కొత్త రేషన్ కార్డుల జారీ, గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ ఫలాలను అర్హులందరికీ అందజేయడం జరుగుతుందని అన్నారు.ఎకాంగ్రెస్‌లో చేరిన వారిలో మధుకర్ రావు,దిల్ శ్రీనివాస్, తోపాటుఎర్ర జోసెఫ్, రామగిరి సమర్పన్, ఎలకపల్లి రుత్విక్, ఆరేపల్లి మణి చంద్ర, కుమ్మరి శశాంక్, మారెళ్ళ నిఖిల్, పులి విజయచందర్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తోట రాజేంద్ర ప్రసాద్ తో పాటు తిప్పారపు సంపత్, కొండ గణేష్, కాజీపేట శ్రీనివాస్, బండారి సదానందం, చల్లూరి రాహుల్, కాలిక్ హుస్సేన్, మహ్మద్ అలీమ్, అషు, పుల్ల అద్భుతరావు, రేణికుంట్ల సందీప్, చిట్యాల రేవంత్, గోస్కుల మధుకర్, నాగమణి, లంక దాసరి లావణ్య కాంగ్రెస్ నాయకులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వి90 న్యూస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పట్టణ సీఐ..




**జమ్మికుంట, ఫిబ్రవరి 04( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణంలో వి90 న్యూస్ ఛానల్ నూతన సంవత్సర క్యాలెండర్ జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో వి90 న్యూస్ ఛానల్ తనదైన ముద్ర వేస్తోందని కొనియాడారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలోనూ, ప్రజలకు, ప్రభుత్వానికి , అధికారులకు మధ్య ఒక బలమైన వారధిగా పనిచేస్తున్న తీరు అభినందనీయమని అన్నారు. నూతన ఒరవడితో వార్తలను అందిస్తున్న వి90 యాజమాన్యానికి, పాత్రికేయులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వి90 న్యూస్ సీఈవో కందుకూరి రాజు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరింత నిబద్ధతతో వార్తలను ప్రజలకు చేరువ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వి90 న్యూస్ సీఈవో కందుకూరి రాజు, టీడెబ్లుజేఎఫ్ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల యోహన్, సీనియర్ పాత్రికేయులు ఖాజా ఖాన్, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## రుచితో పాటు ఆరోగ్యానికి మేలు చేసే సహజ వరం చింతపండు



**డెస్క్,** తెలుగు వారి వంటకాల్లో చింతపండుకు ప్రత్యేక స్థానం ఉంది. పులుసులు, సాంబార్, రసం, చట్నీలు, కూరల్లో చింతపండు లేకుండా ఆ రుచి పూర్తి కాదని చెప్పాలి. సహజమైన పులుపుతో పాటు ప్రత్యేకమైన వాసనను అందించే చింతపండు తరతరాలుగా మన ఆహార సంస్కృతిలో భాగమై ఉంది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రతి ఇంట్లో చింతపండు నిల్వ ఉండటం దీనికి ఉన్న ప్రాధాన్యాన్ని చూపిస్తుంది.జీర్ణక్రియకు చింతపండు మేలు చింతపండు జీర్ణక్రియను ఉత్తేజపరచడంలో సహాయపడుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. అజీర్ణం, ఆకలి మందగించడం, కడుపు భారంగా అనిపించడం వంటి సమస్యలు ఉన్నవారికి చింతపండు కలిపిన ఆహారం ఉపశమనంగా మారుతుందని సూచిస్తున్నారు. చింతపండులో ఉండే సహజ ఆమ్ల గుణాలు జీర్ణ రసాల ఉత్పత్తిని పెంచి ఆహారం సులభంగా జీర్ణమయ్యేలా చేస్తాయని నిపుణుల అభిప్రాయం.పోషక విలువలు, శరీరానికి లాభాలు చింతపండులో విటమిన్ సి, పొటాషియం, మాగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల శరీరానికి అనేక విధాలుగా మేలు జరుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో, శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపడంలో సహాయపడతాయని పేర్కొంటున్నారు. కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో కూడా చింతపండు ఉపయోగపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయని నిపుణులు అంటున్నారు.పరిమితి పాటిస్తేనే ఆరోగ్య ప్రయోజనం ఎంతో మేలు చేసే చింతపండును అతిగా వినియోగించడం మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అధికంగా తీసుకుంటే ఎసిడిటీ, కడుపులో మంట వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ముఖ్యంగా ఎసిడిటీ సమస్య ఉన్నవారు చింతపండును పరిమితంగా మాత్రమే తీసుకోవాలని సూచిస్తున్నారు. సరైన మోతాదులో, సమతుల్య ఆహారంలో భాగంగా చింతపండును వినియోగిస్తే రుచితో పాటు ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.